





శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

నారాయణ సుభాషితాలు







సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి



గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ


శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజీ



గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య



గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ



గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి


గురు వివేకానంద


గురు సాయి బాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళస్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..




నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 5010010086066

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: Inc ×

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with
CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books Journals Newspapers
Palm-Leaves (Manuscripts)

Title: Ramayanam
Author:
Year: to
Subject: Any Subject
Language: Telugu
Scanning Centre: Any Centre
Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
Rashtrapati Bhavan CMU-Books Sanskrit TTD,Tirupathi Kerala Sahitya Akademi	INSA	Times of India Indian Express The Hindu Deccan Herald Eenadu Vaartha	Tamil Heritage Foundation AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900 | 1901-1910 | 1911-1920 | 1921-1930 | 1931-1940 | 1941-1950 | 1951-

Subject

Astrophysics | Biology | Chemistry | Education | Law | Mathematics | Mythology | Religion | For more subjects...

Language


Sanskrit | English | Bengali | Hindi | Kannada | Marathi | Tamil | Telugu | Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓం.

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

బాలవృద్ధుల కుపయోగంబగునటుల

సులభశైలిలో కూర్పబడినది.

నారాయణసుభాషితము

అను

వేదాంతవిషయములను తెలిపెడు

సూక్ష్మబోధ.

తోటకూర వెంకటనారాయణ

విరచితము.

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు,

డీ. కే. పంత్ చే ముద్రింపబడియె.

1921.

అవతారిక

ఈ చిన్ని పొత్తమును రచియించిన గ్రంధకర్త హిందూస్థానములో చేరిన గంజాంజిల్లా, శ్రీకాకూళం కాపురస్తుడు. ఇతని జన్మభూమి బ్రహ్మపురము. తల్లి సుబ్బమ్మ, తండ్రి గురయ్య, కాపుకులోద్భవుడు. పైడిపాల గోత్రోద్భవుడు. ఇతడు మూణాభ్యాసము కొంతవరకు వైశాఖపురిలోవున్న హిందూ కాలేజిలో బడసినాడు. ఆంధ్రభాషయందలి అంతగా నిపుణత గలిగినటుల తోచదు. ఇతనియొక్క సుశీలతను స్వాభావికగుణమును యీపొత్తమే వల్లడిపరచుచున్నది.

1916 సంవత్సరములో వచ్చిన ప్లేగుజాడ్యములో లాలాగుడా (శికింద్రాబాదు సమీపమున) క్యాంపులోవున్న వ్పుడు మహారాష్ట్రిభాషలో విరచించిన శ్రీభగవద్గీతను మ॥ వి. టి. కులశేఖరం మొదల్యారుగారు, అచ్చట కొంతమంది సత్పురుషులకందరకు సొంతమ్ముగా చదివి వినిపించుట తటస్థించెను. వీరుచాలా ఓర్పుగలిగి దయాహృదయులరై అంత శ్రమదీసుకొని ఆవిషయమును తెనిగించి చెప్పినందులకుగాను యీగ్రంథకర్త యీమహోపకారమును మరవకుండా వుండునటుల యీచిన్నిపొత్తమును రచియించుటకు కారణంబయ్యెనని తోచుచున్నది.

ఇతనికి అలవడినంత ఆంధ్రభాషయందలి పదములకుం గల మైత్రిని సమకూర్చి యున్నదానిని, స్వానుభవమునకువచ్చి నదానిని, శాస్త్రపురాణేతిహాసములలో కొన్ని సారాంశముల ను క్లుప్తముగా నొకచోటనే గుమిగూర్చి యీచిన్నిపొత్తము ను రచించినాడు. ఇతనికి వ్యాకరణశాస్త్రానుభవము చాలా స్వల్పము. "చెఱకునకు వంకరయేమి, చెఱకు నతీపు" అన్నరీతిగా వ్యాకరణశాస్త్రాది గ్రంథములయొక్క పరిచయము స్వల్పమై నప్పటికిన్ని విషయములను తీర్పుచుమాత్రము చక్కగా పదిలపర చినాడు.

స్వానుసిద్ధమైనట్టివంటి సత్యమును ప్రతివిషయమందున ప్రతిపాదించుటలో చాలా శ్రమయెత్తుకొని అతనికి జ్ఞాపకము న్నంతవరకు కొన్ని గ్రంథములలో ముఖ్యాంశములను కొన్ని టిని మాత్రముచేర్చి అనుభవమునకు యెంచిచూచిన యెడల వ్యత్యాసము గాన్పించనట్లు యీచిన్నిపొత్తమందలి విషయ మును అంత స్పష్టశైలిలో వ్రాసినాడు.

సికంద్రాబాదు,
5—4—21.

బళ్లారి భీమసేనరావు
యస్. వై. యస్.



నారాయణ సుభాషితము.

అవ్యక్తావస్థలోనున్న బాలురు సముద్రతీరమున క్రీడా వినోదార్థమై విహరించునపుడు అందందున వారలదృష్టికి గోచరమగు వివిధమైన చిత్రవిచిత్రములగు నత్తగుల్లలను, గులకరాళ్లను, గవ్వలను, కాంతపురాళ్లను, స్ఫటికపురాళ్లను, మొదలుగాగల వినోదమైన వస్తువుల విలువను పాటించక, దృష్టికి మాత్రము అతిరమ్యముగాను, చిత్రముగాను ప్రదర్శింపు వాటినన్నిటిని వకచోటనే యెటుల ఆనందముతో గుమిగూర్చెదరో అటులనే సంస్కృతాంధ్ర భాషలందలి పదములకుంగల పరస్పరమైత్రి నించుకైనను పాటించక విషయమనెడు దృష్టికి రమ్యముగా గనబడు పదములను మాత్రము, యెద్విధోపదములున్నను, వకచోటనేగూర్చి విషయము చక్కగా ప్రకాశించునటుల నాశక్తి వంచనలేకుండా యీచిన్ని పొత్తమును వ్రాయబూనితిని.

ఆకాశకుసుమమును వాసనచూడవలెననియు, రంకులాడి అరుంధతిపదవికి రావలెననియు, మిడుగురు పురుసూర్యుని గెలువవలెననియు, భోగవనిత పతివ్రతకు సాటి

వలెననియు ప్రయత్నము చేసినయెడల యెంతప్రయోజనకారి యగునో, అల్లిబిల్లిగానల్లిన యీచిన్ని పొత్తమును వ్రాసి, సంస్కృతాంధ్ర భాషలందలి ప్రౌఢతను వహించి, వేదాంత రహస్యములను చక్కగా అనుభవజ్ఞానముచే గ్రహించినటువంటి మహాపండితులచేత వ్రాయబడిన విషయముల కంటెను యిది చక్కగా ప్రకాశించుననితలంచుట అంతప్రయోజనకారి యే నగును.

మరియు మాజననియగు సుబ్బమ్మగారు నోచిన నోములయొక్క ప్రభావమనియే నెంచనగును. మాజనకుడగు గురయ్యగారు చేసినసుకృతవిశేషముతప్ప నితరమేముండవచ్చును. పుత్రవాత్సల్యతజూపినన్ను పసితనమునుంచి మంచిమార్గమునందున ప్రవేశించునటుల జేయు సుబోధనలనొసంగిన మాగురువుగారియొక్క అఖండమైనదయయే యీరూపముగా నాజిహ్వాయందావసించినది.

పరతత్త్వచింతానుభవశీలురైనటువంటిన్ని సంతత శాంత స్వభావము గలవారైనటువంటిన్ని బ్రహ్మశ్రీ సిరిగుప్ప మధ్వేశరావు పంతులుగారి కనిష్ఠ పుత్రరత్నంబగు బ్రహ్మశ్రీ బళ్లారి భీమసేనరావు పంతులుగారు యీ చిన్ని పొత్తమును చక్కగాపరిశీలించి విషయమందలిగల కొన్ని దోషములను అచ్చుతప్పుట తొలగించి శక్తివంచన లేకుండ సాధ్యమైనంతవరకు విషయమును దోషరహితముగాను చదు

వరులకు శ్రవణానందమగునటులగాను జేసినందులకు వారి యొక్క సుగుణసంపత్తిని యెంత కొనియాడినను తీరదుగాన కృతజ్ఞతాసూచకముగా వారికి నావందనములు:—

మరియు యీచిన్నిగ్రంథమును ముద్రించుటకొరకు నన్ను ప్రోత్సాహపరచి సాధ్యమైనటువంటి సహాయమునుగాని సలహానుగాని సహృదయస్ఫూర్తిగా నాకునొసంగి యీగ్రంథ ముద్రితమనెడు కార్యమును తుదముట్టించి నందులకుగాను మ॥ సిద్దోజు రామస్వామి యెల్లయ్య గార్లయొక్క వుదార సాహసముల నెంతనికొనియాడుదు.

వీరలకుతోడుగ యీకార్యమును నిర్వహించుటయందలి ప్రోత్సాహమును జూపినటువంటి మ॥ అక్కుంపూడి ఆది నారాయణ నాయుడుగారియొక్క మ॥ పి॥ నరసింహులు గారి యొక్కయు కీర్తులను శ్రీరామచంద్ర పరమాత్మ ఆచంద్రతారకముగ ప్రకాశింపజేయుగాక:—

ఇట్లు

తో. వెంకటనారాయణ,

బుధజనవిధేయుడు,

అంకితము.

ప్రవాహములో నెంతకల్మషమున్నను సాగరమంగీకరించునటుల నా చిన్ని పొత్తములో నెన్ని బొల్లులున్నను వసుంధరాత్మజలోలుడైన శ్రీరామపరమాత్మ అంగీకరించునని దృఢచిత్తత గలవాడనైతిని.

రాజహంస నీరమును క్షీరమును గలపియొకచోట నుంచినయెడల క్షీరమును గ్రహించి నీరమును నిగ్రహించునటుల పండితులు పాఠకులు యీచిన్ని పొత్తమందలి యెవ్విధమైన దోషములున్నను మన్నించి విషయమును మాత్రము గ్రహింతురని నాముఖ్యప్రార్థన.

ఇట్లు,
గ్రంథకర్త

TESTIMONIAI

Camp : SRINAGAR.
2—12—1918.
V. KAMESWARAROW,
B. A. B. L. & F. T. S.

Dear Sir,

I have been all the while on tour and now returned from the camp. I remember to have promised you to give my "opinion regarding the book written by you styled Narayana Subhashitam."

I herein enclose my opinion which I hope, you will find.

Closing with my best wishes to you in your future endeavours.

Yours truly,
V. Kameswararao.

OPINION.

I have gone through your book and found to be the most useful one to men of all ages. The simple and beautiful figurative language expressed therein is really displaying the wit of the author. The compilation of this book shows the pains taken by the author in establishing the fundamental truth of nature.

Men of good experience in philosophy, I believe, do agree with the author in many points



ఓం

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః.

శ్రీ

నా రా య ణ సు భా షి త ము

శ్లో॥ ఓంకారంబిందుసంయుక్తం నిత్యంధ్యాయంతియోగినాం
కామదంమోక్షదంచైవ ఓంకారాయనమోనమః॥

గమాగమస్థంగమనాదిశూన్యంచిద్రూపదీపంతిమిరాపహారం।
యత్పంచ తేసర్వజనాత్మసంస్థంనమామ్యహంసంపరమాత్మ
రూపం।

బ్రహ్మావిష్ణుశ్చరుద్రశ్చ ఈశ్వరశ్చసదాశివః।
ఏతేగర్భగతంచైవ తస్మైశ్రీగురువేనమః॥

ఈప్రపంచమందున యీశ్వరునిచేసృజింపబడిన అనంత
కోటిజీవరాసులలో మానవుడైజన్మించుట శ్రేష్ఠము. దానిలో
యీభరతఖండమున జంబూద్వీపమందుపుట్టుట వుత్తమము

ఏలననగా సమస్తప్రాణులకు వాటివాటియొక్క కోర్కెలను సఫలతఁజెందించుటకు తగినటువంటి పదార్థములకు ఆటపట్టై యున్నది. మరియు భక్తి, జ్ఞాన, తత్వ, వైరాగ్య, ముక్తులనెడు వాటియొక్క సారమును గ్రోలినటువంటి మహాత్ములకు జన్మభూమియై యున్నది. మానవుడై పుట్టుట దుర్లభము. దానిలో అంగహీనుడుగాకుండావుంటుట వుత్తమము. దానిలో పురుషుడై జన్మించుట దుర్లభము. దానిలో బ్రాహ్మణుడై పుట్టుట ధన్యత. ఇచ్చట బ్రాహ్మణుడనగా బ్రహ్మజ్ఞానమును సంపాదించినవాడని అర్థము. ఏలననగా శ్లో॥ జన్మనాజాయతే శూద్రః కర్మణాజాయతే ద్విజః। వేదాభ్యాసీ నేవిప్రాణాం । బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః॥.

మరియు అద్వితీయుపరబ్రహ్మమగు భగవంతుడు ఓంకారస్వరూపుడని చెప్పబడును. ఆఓంకారము అకార వుకార మకార సంజ్ఞారూపకమయిన అక్షత్రయముచే సంకలితమయివుండును. దీనినే పెద్దలు ప్రణవమని చెప్పుదురు. ప్రణవార్థమును గ్రహించు పరిశుద్ధబ్రహ్మవేత్తలకు తప్ప యితరులకు సాధ్యముగాదు. ప్రణవమే పరబ్రహ్మమని వేదములు ఘోషించుచున్నవి. యిటువంటి ప్రణవార్థము నెరిగినవాడే బ్రహ్మజ్ఞాని అనిన్ని యిటువంటిజ్ఞానము గలుగుటే బ్రహ్మజ్ఞానము గలుగుట యని అర్థము.

ఇచ్చట జాతివిచక్షణ లేదు. ఏలననగా పూర్వము మహాభక్తులు, పరమతబోధనులగునారలు యావన్మంది వారలభక్తి తపఃశక్తులచేతనే బ్రహ్మత్వమును పొందిరిగాని జాతివలన బ్రహ్మత్వమును బడసినవారలు కారైరి. మనుజుడై జన్మించినందుకు ఫలము యేమనగా తనకు సమస్తజీవరాసులకంటె నుత్తమమైన జన్మము లభించినందుకు దానిని సార్థకము జెందించుటయే మానుషత్వముగాని దీనికి వ్యతిరేకముగా నడచుకొనుట ద్విపాదజంతుసమానమని పిలువబడును. గనుక మనుజుడు అతిజాగరూకుడై తనకుగల్గిన మానవజన్మమునకవమానమువాటిల్లకుండా రాత్రింబగలు బూనికతో ప్రయత్నించవలెను. యీరీతిగా ప్రయత్నించుటకున్ను దేక్రియ ఆవశ్యకమో అది యేవిధముగా లభించునో దానిని గుర్తెరిగి పురుషుడు పూనికతో పాటుపడవలయును. మనుజుడు తన పూర్వకర్మచే జన్మమును నున్నతదశకు తెచ్చుకొనుటకు చతుర్విధపురుషార్థములు గలవు. అవి ధర్మము. అర్థము, కామము, మోక్షము వీటిలో. మోక్షమనునది యొక్కటిమాత్రమే మనుజుని జన్మమును సాఫల్యతజెందించును. మోక్షమనగా జీవుని బంధవిముక్తునిగా జేయుటయని అర్థము. యీమోక్షము బొందుటకొరకు తగినవుపకరణములు గలవు. వాటిలో 1 కర్మయోగము, 2. భక్తియోగము, 3 జ్ఞానయోగము. యిచ్చటయోగమనగా జీవపరమాత్మైక్యానుసంధానమని అర్థము

యోగమనగా కూడికఅని అర్థముకూడా గలదు. పైనుదహ రించిన మూటివిషయమై కొద్దిగా సూచించి విడచెద.

భక్తియోగమనగా నవవిధభక్తులచే జీవాత్మను పర మాత్మతో సంధించుట అని అర్థము.

కర్మయోగమనగా యేవిధమైన కర్మచేసినప్పటికిన్నీ దానియొక్క ఫలాపేక్ష లేకుండా వుండుట. మరియు కర్మచే యునప్పుడు కర్మిష్టివలెనే గాన్పించవలెను, గాని దానిఫలము నుమాత్రము గోరగూడదు. కోరినయెడల దగినంత ఫలము లభించును గాని శాశ్వితానందముకలుగదు.

ఉదహారణము:—

వకమనుజుడు మరియొకమనుజునకు వకపనినిగాని యే దోషకవిధమైన జీవనోపాయమునుగాని చూపించి వానివల్ల యే ంధమైన లాభమును బొందినయెడల ఆమనుజుడు వానికి ప్ర త్యుపకారముగా చేసిన లాభమును స్వీకరించుటలో యేయే పాపము లొనర్చినాడో అవి అన్నియు యీలాభమును ప్ర త్యుపకారముగా బడసినవానికి తప్పక జెంది, తుదకు కర్మ సంచయమునకు వృద్ధిపొందించును. గాన యీకర్మ చేయుటము వంచన యేమాత్రము వున్నయెడల తప్పక కర్మిష్టిగానె పిలువబడును. అనగా తన సుఖదుఃఖములు యేలాగువుండు నో పైవారలవికూడా ఆలాగునే వుండునని తలంచి వారల

నారాయణసుభాషితము.

మీరు జేయుకార్యములలో యేవిధమైన ప్రతిఫలము గోరకుండా జేయుటయే కర్మయోగ మనబడును మరియు ఫలాపేక్ష లేని కర్మమనగా గతించినదానికొరకు చింతించక దాబోవుదాని విషయమై గోరక సమదర్శియై సర్వకాలములందున తనకు లభించిన దానితో తృప్తిజెంది సర్వము పరబ్రహ్మస్వరూప మని దలంచి జేయుకర్మముల ఫలములను అపేక్షించక కర్మిష్ఠినలెనే జరిగించుకొనుచూ భగవంతునికి అర్పణజేయువలెను. లేశమాత్రమైన గోరికగాని, వంచనగాని మనస్సునందు గలిగి కర్మము చేసినయెడల తప్పక కర్మబాధించును గాన అతి జాగరూకతతో కర్మములను జేయుచు భగవంతునికి అర్పణజేయుచు జ్ఞానమును సంపాదించవలెను:—

జ్ఞానయోగమనగా జ్ఞానముతో జీవాత్మను పరమాత్మతో లయింపజేసి ఆనందించుట. యీజ్ఞానము మూడువిధములుగా పరిణమించును.

ఎటులనగా స్వాతివానచినుకు భూమిపైనబడినప్పుడు యింకిపోవును. ఆచినుకే తామరపత్రముమీద పడినప్పుడు ముత్యమువలె గాన్పించును. గాని దానిని మనము చేరిపిన యెడల చెడిపోవును. ఆచినుకే ముత్యపుచిప్పలో బడినయెడలి ముత్యమగును. అటువలెనే శుద్ధజ్ఞానము గల్గినయెడల తప్పక జీవాత్మ పరమాత్మతో లయించి ఆనందమును బొందును.

ఇది యెట్లనగా పైనుదహరించిన కర్మ, భక్తి, యోగములను చక్కగా అనుష్టించినయెడల జ్ఞానముదయించి సమస్తభూతములు పరబ్రహ్మస్వరూపమని భావనగలుగును. అప్పుడే లోపలనున్న జీవాత్మ, పైగానున్న పరమాత్మయు నేకమని భావనగలిగి అవిద్యయను తెరను గురుభక్తి అనెడు జ్ఞానోదయము కాగానే అద్వితీయమగు పరబ్రహ్మము తానే యని తెలిసి ఆనందించును.

పైనుదహరించిన మూటిలో నొకదానిని దేనినైనను మనము శ్రద్ధగల్గి బూనికొని ప్రయత్నించుటకు తలచిన యెడల కొన్ని మార్గములు గలవు. వాటిని వివరించెదను:— సత్యము, భూతదయ, పరదారాధనవిసర్జనము, భక్తి, జ్ఞానవిచారణ. వీటిలో యేది అభ్యసించినప్పటికిన్ని త్రికరణశుద్ధి ముఖ్యకర్తవ్యము. త్రికరణశుద్ధి అనగా మనోవాక్కర్మములు మూడున్నూ యేకరీతిగా నుండవలెను.

సత్యము

సత్యము పరిశీలించినయెడల దానికి సమతుల్యమైన పదార్థము ప్రపంచమందేదియు కాన్పించదు. ప్రాణములను కాపాడునంతటి శక్తి దానిలో గల్గియున్నది సత్యమువల్లనే సమస్తధర్మములు ప్రోవనడపనారంభించినవి. యిదియే మూల కారణము. యిదియే మోక్షద్వారమునకు మొదటిమెట్టు. దీని

వల్లనే సకలయిష్టార్థములు ప్రాణులకు జేకూరునని పెద్దలు వక్కాణింతురు. తుదకు చతుర్వేదములు సహితము యీ సత్యమునకు సమతుల్యముగావు. యిటువంటి మంచివస్తువును మనము యెంత అభ్యాసమునకు తీసుకొనివచ్చిన అంతఫలము లభించును. సత్యమును కాపాడుకొనుట మానమును కాపాడుకొనుటకంటె కష్టము.

పూర్వము షట్చక్రవర్తులలో నొకడగు హరిశ్చంద్రుడు మానవతియగు భార్యను సహితము ఛండాలునికి విక్రయించి తుదకు జాతి, మానము విడవాడి సత్యమును కాపాడుకొనుటకు పడరాని గడగండ్లుపడి, పట్టువదలక తుదకు సత్యమును సాధించినందుచేతనే గదా త్రిలోకములందు కీర్తినిజెందెను. అదిగాక, యోగులకుగాని, తాపసులకుగాని తనదివ్యమంగళ విగ్రహదర్శనమును నొసగనటువంటి ఆసుదర్శనమును నేత్రోత్సవముగా భగవంతుడు హరిశ్చంద్రునకు నొసగెను. గనుక అది కాపాడుకొనుటకు కొన్ని ప్రయత్నములను మనము సాధ్యమైనంతవరకు చేసిన యెడల లాభకారియై యుండును.

మన దినచర్యలలో వుదయము మొదలుకొని సాయంతనమువరకు వివిధమైనటువంటి క్రియలు, వాటికనుగుణ్యముగా కర్మములు జరుగుచునే వుండును. అటువంటి కాలచక్రముయొక్క విలువసహితము సత్యమును అనుసరించియే నడచుచున్నది. అటువంటి కాలముయొక్క సృష్టి, స్థితి లయములకు

కారణభూతుడైనట్టి భగవంతునకు సత్యస్వరూపుడని నామము గలెను మరియు అటువంటి సత్యస్వరూపుని నియమించుట కొరకు మంత్రములు యేర్పడెను. అవి సనాతనమునుంచిన్నీ యుగత్రయములలో సహితము యీసత్యమనెడు దీపముచేత నే ప్రకాశించుచున్నవి. మరియు చైతన్యమను పదార్థము ప్రతి జడ అజడ వస్తువునందును యిమిడియుండియు కనిపించి, కని పించనటుల వున్నదో అటువలెనే సత్యము అతిసూక్ష్మమై సర్వమునందున నిండియున్నది.

యీసత్యమును అనుసరించి రాగద్వేషాదులు మొదలైన అరిషడ్వర్గములను నంటగల్పి, యింద్రియమనోనిగ్రహము నుగట్టిగా సాగించి దుర్లభమైనటువంటి బ్రహ్మజ్ఞానమును సంపాదించుకొన్న మహాత్ములయొక్క దివ్యనామములను త్రికాలములందున కీర్తించుచున్నారము.

వక్తల్యాణము చెప్పెద:-

పూర్వము రాక్షసులగురువగు శుక్రాచార్యుడు అసత్యము పలుకుమనీ బలిచక్రవర్తికి యెంతబోధించినను ఆ రాక్షసుల రేడు వినక యీరీతిగా జెప్పెను:—

స॥ నిరయంబైన నిబద్ధమైన ధరణి
నిర్మూలనంబైన ను ।

స్మరణాంగంబైన, కులాంతమైన నిజమున్
　　దానిచ్చు గానిచ్చు పో ।
హరుడైనన్ హరియైన నీరజభవుం
　　డభ్యాగతుండైన నా ।
దిరుగన్నేరదు నాదుజిహ్వ వినుమా
　　దేవార్య వేయేటికిన్ ॥

అని గురువుగారికి సమాధానమును చెప్పెను. గాని తనకు కీడు మూడునని గురువుగారు వారించినను వినక సత్యము కాపాడుకొనుటచేతనే శ్రీమహావిష్ణువు అతని ద్వారము వద్ద సదా సేవ చేయుచుండెను. ఇది యిట్లుండగా యే హేతువచేతనో గాని, శుక్రాచార్యుడు బలిచక్రవర్తితో అసత్యము కొన్ని వేళలయందున చెప్పవచ్చును దోషము చెంద నేరదు, అని యీదిగువ నుదహరించిన రీతిగా జెప్పెను.—

గీ॥ వారిజాక్షులందు వైవాహికములందు
బ్రాణవిత్తమానభంగమందు ।
జకితగోకులాగ్ర జన్మరక్షణమందు ।
బొంకవచ్చు నఘము పొందదధిప ॥

అనగా వివాహమునకు సంబంధించిన విషయములలో అసత్యము లాడవచ్చునని దోచుచున్నది.

కళ్యాణములు స్థిరపరచుటలో బాలికయొక్క లోపా లోపములు బాలునియొక్క తలిదండ్రులకు దెలియనీక ఆ బాలికను వారలమితముగ శ్లాఘించి యేదోవకవిధముచేత యత్నములు పన్ని వారికుభయులకు కళ్యాణముగావించిన పిమ్మట బాలికాబాలకు లుభయులకు పరస్పర సంబంధము కలిగి నప్పుడు బాలికయొక్క లోపములు బాలుడు తప్పక గుర్తెరిగి బాలికయందుగల ప్రేమాతిశయములు దినదినము క్రమము గా తగ్గి తుదకు మానరక్షణ ప్రాణరక్షణకంటె ముఖ్యమని దోచి ప్రాణములను బలవంతముగా విడచిపెట్టుటకు ప్రయత్న పడినప్పుడు యీసంబంధమును యేపెద్దలు కూర్చినారో గదా యని పశ్చాత్తాపబడి వారిని దూషించి, విధినిదూరి, ప్రాణ ములు విడచుటయో లేక సన్యాసమును స్వీకరించుటయో తటస్థించును. చక్కగ ఆలోచించినయెడల అంతయు వివాహ కాలమందు మిథ్యాదాంపత్యమునుకూర్చిన పెద్దలయొక్క కీర్తి యనియే శ్లాఘించవలసినది:— కాబట్టి సత్యము మొట్టమొదట నే వచించినచో యీకష్టములు తలచూపకుండా వుండును గదా! అందుమూలముగా సత్యము యెంతవిలువగల పదార్థ మో ఆలోచించుడి.

మఱియు ప్రాణ, విత్త, మానభంగమందు బొంకినచో దోషము ఘటించదని దెలసినయెడల చక్రవర్తియగు హరి శ్చంద్రుడు యేల అంత చిక్కులకు సహించి పడరాని పాట్లు

పడి సత్యమును కాపాడుకొనెను. పరబ్రహ్మస్వరూపుడగు భగవంతునకు సత్యస్వరూపుడని నామము గల్గెనుకదా? అష్టగా పిపీలికాది బ్రహ్మపర్యంతము సత్యస్వరూపుడగు భగవంతుడే సమవర్తియైయున్నప్పుడ సత్యమన్న మాటవుత్పత్త్యగుటకున్న, వుత్పత్త్యయినచో దోషము లేదని యెట్లు నిర్ధారణచేయునగును. మాయాకల్పితులైన మానవులు నిస్సందేహముగా మాయావిమోహితులై యింద్రియలోలురై సత్యాసత్యముయొక్క విలువను గ్రహించుటకు శక్తిలేక అసత్యము వకానొకవేళలందున బాధించదని వక్కాణించినట్టు గాన్పించుచున్నది. గాని నిప్పు యెన్నటికైనను దానివేడిమిని లేకుండా రాజిల్లదుగదా? మరియు నివురుచే గప్పబడినప్పటికిన్నీ నివురు తొలగించినయెడల నిప్పు యేలాగున నిజరూపమున గుణమును కనపరచునో అటువలెనే పాంచభౌతికకల్పితులైన ప్రాణులు మాయను తొలగించుకొనినయెడల సత్యముయొక్క ప్రభావము కనబడును. తుదకు సత్యము లేనిదే జపములు, తపములు, యాగములు, హోమములు, క్రతువులు, యోగములు, అణిమాదిసిద్ధులు మొదలగాగలవి యేవియు ఫలింపనేరవు. వేయిమాటలేల ప్రణవముయొక్క ముఖ్యాశ్రయముచేతనే వేదశాస్త్రములు నుపజీవించుచున్నవో ఆ ప్రణవము సత్యరూపియై యున్నది.

మనము ప్రస్తుతము కుటుంబసంరక్షణార్థమై దినచర్య లలో ఘనతరమైనది మొదలుకొని సామాన్యమువరకు లెక్క లేని అసత్యములను నాడుచుందుము. వాటివల్ల ఫలము లేన ప్పటికిన్ని మన జిహ్వా అసత్యమాడుటయందు ఖ్యాతిని జెం దును. దీని కొక దృష్టాంతమును చెప్పెద:—తనచేత గానటు వంటి కార్యమును చేయగలనని యితరులకు జెప్పి కర్తకోరిక లకు ఆస్పదమును గల్పించి కొంతకాలము సేవ గేపు అని జరపినందున స్వార్థపరమోక్షము నెన్త్రి క్రమముగా శిక్షిం చును. ఇంకా చీటికి మాటికి లీలావినోదముగాను క్రీడావి నోదముగాను బొంకుట కలదు. ఇది యధాశక్తు సాధ్యమైనంత మట్టుకు జిహ్వాను వదిలపరచి దినదినము అసత్యము లాడుట తగ్గించినచో మంచిది. వలయునగా గృహస్థులకు బునాది ఆ ధారముగా నున్నట్టి సకలసంస్తోత్రములకు నాధారముగానున్న ప్రణవము యథార్థస్వరూపియై యున్నది. ఇట్టివంటి ప్రణవము అ క్షరములలో నుంటి. అక్షరముగా కీర్తించ కుండా వుంచునది అని అర్థము. సత్యముతప్ప యితరమైనది చెడిపోయినను నశిం చును గాన ప్రణవము సత్యరూపియైయున్నది ఇది యిటుల నుండగా సుమతి యిట్లు వ్రాసెను:—

ఎప్పటికెయ్యది ప్రస్తుత మప్పటికా మాటలాడి అన్యు లమనముల్ నొప్పించక తానొవ్వక। తప్పించుక తిరుగువాడు। ధన్యుడు సుమతీ॥ దీనియొక్క భావార్థము:—వక ఫంగతియొక్క

నిజస్థితి వకనికి బాగా తెలిసినప్పుడు అది యథార్థముగా రెం
డవవానికి చెప్పినట్లయితే వాని మనస్సు నొచ్చునని తెలిసి
నప్పుడు ఆ సంగతిని గుప్తపరచి రెండవవాని భావమును గుర్తె
రిగి సమాధానకరమైనదాని భావముగా నుండవచ్చును. గాని
యిచ్చట సత్యమునకు విరుద్ధముగా నుండును. దీని అంతరా
ర్థము యిటులను చెప్పవచ్చును. వక సంగతియొక్క నిజస్థితి తెలి
సినప్పుడు రెండవవాడు దానినిగురించి అడిగినప్పుడు ఆ సంగ
తియొక్క నిజస్థితి వానికి చెప్పినట్లయితే వాని మనస్సు వ్యా
కులమును చెందునని తోచినప్పుడు మౌనమును ధరించి ధన్యా
తనొందవలెనని భావము. గనుకనే మౌనముద్రచేత వాక్కు
వల్ల గలుగు కర్మము సహితము క్షీణించునని మౌనులు మౌ
నవ్రతమును అనుష్ఠింతురు. గాని రాజయోగసంపన్నులైన
బ్రహ్మవేత్తలు తామరాకునీటియందువలె అంటీఅంటనట్లు
నటింతురు గాన వారలకు యెవ్విధమైన ద్వంద్వములు అంటనే
రవు. సత్యమనుపదార్థమునకు సమస్తవస్తువులయందును,
సర్వకాలములయందును. దానియొక్క విలువకు హెచ్చుత
క్కువలు లేవుగదా! కాబట్టి వకపర్యాయము అసత్యమాడి
జిహ్వను చెడగొట్టినమీదట రెండవపర్యాయము భగవంతుని
గుణాభివర్ణనము పాడుటకు యెటులతగును. గనుకనే పూర్వ
ముందున ఋషులు తాపసులు మొదలుగాగల మహాత్ములు
సత్యమును కాపాడుకొని మంత్రసిద్ధి, యోగసిద్ధి మొదలుగాగ

ల సిద్ధులను సంపాదించుకొని కీర్తిని శాశ్వతముగా ప్రకాశిం పజేయుచున్నారు. సకల మహామంత్రములు పూర్వపు ఋషి ప్రోక్తము లేగదా, అయినప్పటికిన్ని మన జిహ్వా చెడినందున అవి సిద్ధించనేరవు అనగా సత్యము చెడినందున మంత్రసిద్ధి కానేరదని అర్థము. మంత్రసిద్ధిగాని యోగసిద్ధిగాని గలిగిన యెడల జ్ఞానము గలుగును. జ్ఞానమువల్ల నిజపదార్థముయొక్క గురుతు తెలుసును. నిజపదార్థముయొక్క గురుతు తెలసినందున ఆనందము కలుగును. అటువంటి ఆనందస్వరూపమును గాంచినమీదట అద్వితీయమగు పరబ్రహ్మము తానని తెలుసును. గనుకనే పరమాత్మునకు ఆనందస్వరూపుడని నామము గలైను. కాబట్టి సత్యము ప్రతివిషయమునకున్ను ఆధారభూతమై వున్నదని భావము. గనుక యిటువంటి సత్యమును కాపాడుకొనుటకు మనము సాధ్యమైనంతవరకు అభ్యాసము చేయవలెయ్ను.

భూతదయ

రెండవది భూతదయ:—

భూతదయ అనగా అనంతకోటిజీవరాసులయొక్క సృష్టి, స్థితి, లయములను తన మాయ అను విలువలేని కాలచక్రముచేత వినోదమును గావించుచున్న ఆ పరబ్రహ్మస్వరూ

పున్నిచే సృజింపబడిన పిపీలికాది బ్రహ్మపర్యంతముగల జీవములను సమదృష్టితో జూచుట అని అర్థము:—

పిపీలికముకంటె ప్రాణముగల చిన్నజీవము మన మాంసచక్షువులకు గన్పడునటువంటిది వేరొకటి నుండనేరదుకదా? అంత స్వల్పజీవమునకు సహితము సుఖదుఃఖములు, ఆహార, భయ మైథున, నిద్ర జాగ్రత్త మొదలుగాగల అవస్థలు గలిగి యున్నవి. మరియు స్థూలశరరముయొక్క నిర్మాణమును చూచినయెడల దానికి మనకు భేదము లేదు. సంకల్పవికల్పములును, జననమరణావస్థలును, అకాలమృత్యువులును నెంచి జూచినయెడల దానికి మనకు వ్యత్యాసము గాన్పించదు. శీతోష్ణస్థితులుకూడా సమముగానే నుండును. ప్రారబ్ధ, ఆగామి, సంచితము లనెడు కర్మత్రయములుకూడా దానికి మనకు సమముగానే ఫలములను పంచిపెట్టుచున్నవి. అదిగాక ప్రకృతిసంబంధమైన వ్యవహారములో సహితము నిశితముగా పరిశీలించినయెడల లేశమైనను భేదము కాన్పించదు. యుగత్రయములలో సహితము దానియొక్క సృష్టి, స్థితి లయములకున్నూ అందుమూలముగా సంబంధించినటువంటి అంతర్బహిర్భేదములకున్ను తత్త్వమును యెంచిచూచినయెడల భేదముండునని తోచదు. గనుకనే పిపీలకాది బ్రహ్మపర్యంతము యెంచిచూచినయెడల సమస్తజీవరాసులు పరబ్రహ్మస్వరూపమని నిర్ధారణచేయుటకు సందియమేల? ఇందులకుగాను వేమనా

ర్యులు యిట్లు వక్కాణించిరి. ఆ॥ జీవిజీవిజ్ఞాపకుని నే చంపు
ట జీవుడరసిచూడ శివుడుగాదె జీవుడే శివుడని సిద్ధంబు తెలి
యరా ॥వి॥ మరియొక విశేషము కలదు. ... ము ఆ పీఠి
కముయొక్క చర్యా వాక్య మొదలుగాగలవి పరిశీలించిన
తటి సూక్ష్మజ్ఞానముచే సంపాదించవలయున భేదము నశ్యించుట
లు గాన్పించును గాని జ్ఞానచక్షువుకు గాంచినయెడల తత్వ
ముయొక్క గుట్టు బట్టబయలగును.

ఎటులననగా బురదలో పంకజము మొలచును. దానికి దగ్గరనే మండూకము వసించును. భ్రమరము దూరముగా నెక్కడనో వుండును. పంకజము వికసించినప్పుడనే భ్రమరము వాయువేగముగా వచ్చి దాని మకరందమును గ్రోలి ఆనందించును. సమీపమందున్న మండూకము బురదలోనుండియే ఆనందించును. అటువలెనే భ్రమరమనెడు జ్ఞానులు మకరందస్థానమగు ఆనందమును పొందుటకు యెంతదేశముగలిగినప్పటికిన్ని పరువెత్తుదురు. మండూకమనెడు అజ్ఞానులు ప్రపంచమనెడు బురదలోనే వుండి దానిలోనే ఆనందించి జ్ఞానశూన్యులై వుందురు. కాబట్టి జ్ఞాననేత్రమును విప్పి వేదాంత తత్వములయొక్క ముఖ్యార్థము గాన్పించును. గాన్పించనిచో భేదభావన లో లగును. భేదభావన తొలగినచో సమదృష్టి, దయ గల్గును. మరియు జడ అజడ పదార్థములయందు కూడా పరబ్రహ్మస్వరూపము నిండియున్నది. ఎటులననగా పుష్పముగకు

బాల్య, యౌవ్వన, వార్ధిక దశలు కలవు. ఇట్టిసి మనము అతిసూక్ష్మజ్ఞానముతో గ్రహించవచ్చును.

ఇంకను దానికి సుఖదుఃఖములు జననమరణావస్థలు కూడా గలవు. పుష్పమును తీసి దాని రేకుమీదను చన్నీటిని చిలికిన యెడల వకవిధమైన మార్పు గాన్పించును. తిరిగి వేడి నీటిని చిలికిన యెడల మరియొకవిధమైన మార్పు గలుగును. దీనివల్ల దానికికూడా సుఖదుఃఖములు గలవని సూక్ష్మజ్ఞానముతో గ్రహించనగును. పుష్పము మొగ్గగానున్నప్పుడు స్థితి, వికసించినప్పుడు వున్నస్థితి, వాడిపోయి రేకులపటుత్వముతప్పి క్రిందను పడినప్పుడు వున్నస్థితి వీటిని చూచినయెడల దీనికి కూడా బాలయవ్వన వార్ధికదశలు గలవని నిర్ధారణ చేయవచ్చును. దీనికికూడా శీతోష్ణస్థితులు గలవు. గులాబిచెట్టు వక దేశములో బలముగలదిగాను, వాసనగలదిగాను, మరియొక దేశములో బలహీనముగాను, సువాసనతక్కువైనదిగాను కన్పించును. ఈ మార్పులు ఆచెట్టుయొక్క పుష్పములలో గలుగుటకు కారణము శీతోష్ణస్థితులనియే గ్రహించవలెను. పైనుదహరించిన సుఖదుఃఖములు బాల, యవ్వన, వార్ధిక దశలు, శీతోష్ణస్థితులు గలిగినప్పుడు జననమరణావస్థలుకూడా ఆపుష్పమునకు గలిగియున్నవని చెప్పుటకు సందేహము లేదు.

మృత్తిక (మన్ను) దీనికికూడా పుష్పమువలె సుఖదుఃఖములు, బాలయవ్వన వార్ధికదశలు, శీతోష్ణస్థితులు, జనన

మరణావస్థలుకూడా గలవు. మృత్తికను దెచ్చి దానిమీద నీటిని పోసినయెడల వకవిధమైన భేదముకాన్పించును. ఆమృత్తికమీదనే విస్తారముగా వేడినీరు పోసినపిమ్మట చిన్నమార్పు గలుగును. వేడినీరుగాని చన్నీరుగాని వేరే వకవిధమైన మృత్తికమీద పోసినయెడల వెంటనే దీనికికూడా గొప్పమార్పు గలుగును. దీనినిబట్టిచూడగా సుఖదుఃఖములు గలవనిచెప్పవచ్చును. మరియు మృత్తికను వక్కచోట పెక్కుసంవత్సరములువుంచి దానిని త్రవ్వినయెడల గాని స్పర్శించినయెడల గాని దానికి మొట్టమొదట వున్నంతపటుత్వము తుదకు వుండనేరదు. దీనినిబట్టిచూడగా దీనికి సహితము బాల్యయవ్వనవార్ధికదశలు గలవని చెప్పవచ్చును. మృత్తిక వకచోట వకరంగుగాను, కఠినముగా మరియొకచోట మరియొకరంగుగాను, మృదువుగానుండును. దీనినిబట్టిచూడగా దీనికికూడా శీతోష్ణస్థితులు భేదములుండదని భావించవలెను. యిటి గలిగినమీదట జననమరణావస్థలు గలవనుటకు లేశమాత్రమైన ఆటంకము గలుగనేరదు. కాబట్టి స్వకీయమగు త్రిగుణాత్మకమైన మాయతో సృష్టి, స్థితి లయములకు కారణభూతుడైనట్టి పరబ్రహ్మము సర్వమందున నిండియున్నాడనుటకు సంశయమేల?

ఇది యిట్లుండగా కొందరు మానవులు "ఆత్మవత్సర్వభూతాని అహింసా పరమోధర్మ" అన్న వాక్యములను పాటించకుండా దయావిహీనులై, యింద్రియలోలులై, క్రూ

ను బద్ధులరై జీవరాసులను దేవతులకు బలియిచ్చుటయందు చాలా అసక్తిగలవారలై యున్నారు.

ఆదేవతలు వారలయొక్క పూజలను, బలులను అంగీకరించి వారలకు శ్రేష్ఠమైన జన్మములను యిహమందున పరమందున లభింపజేసి ఖ్యాతిని జెందించునని తలంచియున్నారు. యిదియెంతవరకు వాస్తవమో తత్వమును పరిశోధించిన యెడల బయలుపడును. తల్లికొడుకులను బలిగోరునా? అటులనే భగవంతుడు సమస్తజీవరాసులను సృజింపజేసి తనయొక్క దయను సమముగా ప్రతిజీవరాసియందున స్ఫురించి సమదర్శియై యున్నప్పుడు జీవములను బలిగా అంగీకరించి మూఢమానవులయొక్క గోర్కెలను సఫలతనొందించుననుట అనుమానాస్పదము. అదిగాక పరబ్రహ్మస్వరూపమే వివిధమైనటువంటి రూపునామములతో పిలువబడుచున్నప్పుడు దేవతలు సహితము పరబ్రహ్మస్వరూపులరనియే భోధపడుచున్నది. అటువంటి పరబ్రహ్మస్వరూపులరగు దేవతలు బలినిగోరి ఆనందింతురా? మరియు పరబ్రహ్మమునకు ఆనందస్వరూపుడనికూడా నామముగలదుకదా! అటువంటి ఆనందమయునియొక్క స్వరూపులరగు యీదేవతలు యెటులజీవములకు హింసను కలుగజేసెదరు. ఇందులకు వేమనాచార్యులుగారు యిట్లివక్కాణించిరి. క॥ జీవిజీవిజంపి జీలిక వేయగా। జీవివలనబలిసి చెలగుచుండు। జీవహింసకులకు జిక్కునామోక్షంబు॥వి॥

ఇది యిటులనుండగా మనుజుడు తాను జేసుకున్న కర్మముల
ను నివర్తి జేసుకొనుటకు యితర జీవములను బలియిచ్చినంత
మాత్రమున నివర్తియగునా? దీనికి చిన్న వుదాహరణము:—

ఒక మనిషి దొంగతనము చేసినప్పుడు రాజాధికారులు
వానికి శిక్షను విధించుదురుగాని యింకొకనికి విధించరుగదా!
అటులనైనే యెవరు చేసుకొన్న కర్మ వారు అనుభవించవలెను.
గాని జీవములను బలిగాయిచ్చినచో ఆకర్మ యెట్లుపోలగును.

మరికొందరు యజ్ఞఫలాపేక్షులై తత్ఫలములుగా లభిం
చిన సుఖములను ఆనందింపగోరుచున్నారు. ఆయజ్ఞములు
అయిదువిధములు, బ్రహ్మయజ్ఞమనియు, దేవయజ్ఞమనియు,
భూతయజ్ఞమనియు, పితృయజ్ఞమనియు, మనుజయజ్ఞమనియు,
భాగింపబడినవి, వానిలో అధ్యాపనాధ్యయనములు బ్రహ్మ
యజ్ఞము హోమాదిక్రియలు దేవయజ్ఞము జంతువులకు బలి
నిచ్చుట భూతయజ్ఞము అన్నోదకముల చేత తర్పణములు
నిర్వర్తించుట పితృయజ్ఞము. అతిథులనభ్యాగతుల నాదరిం
చుట మానుషయజ్ఞము భూతయజ్ఞమునకు నొక[illegible]కే
ప్రాధాన్యమైనదని తెలియవచుచున్నది. మంత్రశక్తిచే మృతి
నొందిన పశువును జ్యోతిష్టోమముచేత భస్మముచేసి ఆభస్మ
మును అన్నాదికములయిన పదార్థములతో జేర్చి బ్రహ్మాదిదే
వతలకు అగ్నిముఖమున హవిర్భాగముల నొసంగి వారిని తృ
ప్తి నొందించి మిగిలినది దాను స్వీకరింపవలెను. [illegible] దిన

పశువును మరల మంత్రశక్తిచే బ్రతికించవలెను, లేకున్న దానికి పరలోకమున నుత్కృష్టపదవి నయినను నిప్పించవలెను కాబట్టి నిగ్రహానుగ్రహ సమర్థతగల మహానుభావులే భూతయజ్ఞమున కధికారులుగాని తదితరులు కానేరరు. అట్లుచేయనీ పక్షమున ఘోరనరకమునకు పాత్రులగుదురు. కేవలము మధ్యమాంసగులయందు నుచ్చగలవారికిన్ని గ్రామ్యము లైన కామ్యములను గోరెడివారికిని భూతయజ్ఞము అవశ్యకర్తవ్యముగాని తదితరులకు ఫలకారి కానేరదు. అంతకష్టపడి తుదకాయజ్ఞమును తుదముట్టించినను, శాకిని, ఢాకిని మొదలగు భూతములకు సంతుష్టికలుగుటతప్ప మరియొక విశేషలాభమేమియు లేదు. భూతయజ్ఞములు జేసెడివారు పామరులనియు ముముక్షువులైనవారికి యిది విసర్జనీయమనియు నావేదము నందే నిషేధముసహితము వ్రాయబడియున్నది.

మరికొందరు మానవులు భగవన్నామోచ్చారణచేసి పశుహింస చేసినచో పాపము ఘటిల్లదని నమ్ముకొనెదరుగాని, అది యెట్లగును? యేలననగా ప్రకరణశుద్ధిగా దోషపరిహారము నిమిత్తమే భగవంతుని స్మరించుట న్యాయముగాని, దీనికి వ్యతిరేకముగా పాపకర్మమును ఆచరించునప్పుడు భగవంతుని స్మరింప వలసినదనుట వింతగానున్నది. యీవిషయములనెల్ల సామాన్యాగ్రముగా పరిశీలించినచో జీవహింస భగవన్నియతమయినట్టుతోచదుగాని జిహ్వాచాపల్యముచేత పీడింపబడిన

మహానుభావుడైనట్టి యీరీతిగా వ్రాసినాడని విశదమగుచున్నది. యీజన్మమున దేవతలకు బలియిచ్చిన జీవములు మరియొక జన్మములో మనకు శత్రురూపములుగా జన్మించి మనలను యేదో వకవిధము చేత తప్పక బలి నిమిత్తమైగుడి జేయును. ఎటులనగా యింద్రియములు విషయములయందాసక్తిగలిగి వాటిని సంగ్రహించి, వాటివలనగలుగు ఫలములను గుర్తెరుగక కర్మసంచయమును వృద్ధిచేసుకొనుచు అనుభవించినంత అనుభవించి, శేషమును మరియొక జన్మమందున అనుభవించును. గనుక నే శ్లో॥ "జన్మాంతర కర్మఫలమవశ్యభోక్తవ్యం కృతకర్మ శుభాశుభః॥ అని పెద్దలు వక్కాణింతురు కాబట్టి మన మేమరల బలికిపాత్రులమాగూడదు. వకజన్మమందున తప్పినను, మరియొక్క జన్మమందైనను తప్పదు. గాన మనుజులు అతిజాగరూకులై హృదయాకాశమందున దయావృష్టిని నెడతెగకుండా సమస్త జీవరాసులయందున భేదభావన లేకుండా వర్షింపజేయుటే భూతదయ అని పెద్దలు పలుకుదురు.

తనకు గల్గిన సుఖదుఃఖములు మానాభిమానములు, కామవికారములగు గుణములు యెదుటవారికికూడా వున్నవని భావించి సమస్తప్రాణులయందును అంతర్యామియైనట్టి స్వరూపుడు వకఁడేగాని భిన్నుఁడుగాఁడని తలంచి జీవకారుణ్యము గలిగి వర్తింపవలెను. సూర్యుఁడు యెటువలె సమస్త జడ, అజడపదార్థములమీఁదను తనయొక్క కిరణములను సమముగా

ప్రకాశింపజేయుచున్నాడో అటువలెనే మానవులు ఖేదభావనలేకుండా సమదృష్టిగలవారలై సమస్తభూతములందున సర్వకాలములందున వర్తించవలెను. మరియు "అహింసాపరమోధర్మ" అనువాక్యమును పెద్దలువక్కాణింతురు. అనగా భగవంతునిచే సృజింపబడిన జడ అజడపదార్థములయొక్క మనస్సును లేశమాత్రమైనప్పటికిన్ని నొప్పించకుండావుండుట పరమధర్మమని యర్థము.

ఇది యిటులనుండగా ధర్మవ్యాధుడు యిట్లు వివరించెను. లోకములో యెల్లవారును తమతమ దేశాచార, కులాచార, మతాచారధర్మములకు లోపము రాకుండా నడచుకొని సత్కర్మములనాచరించుచు అత్యాశచే పీడింపబడి యకార్యకరణములందు ప్రవేశింపక, పరవశితాపరాఙ్ముఖులై, ధనప్రధానాదిసత్కారములచే బంధు భృత్య, మిత్రవర్గముల నిత్యము ఆదరించుచు, లభించినదానితో తృప్తిజెందవలెననిదానికొరకు చింతించక మానావమానాదులు భగవంతుని లీలయని భావించి సర్వభూతములయందున సమభావోపేతులై యుండవలెను. దీనికి వుదహరణము.

పూర్వము జనకచక్రవర్తి సమస్తభోగభాగ్య బంధు మిత్ర కళత్ర పుత్ర రామము మొదలగు యిహసుఖములు యెన్నిగల్గినప్పటికిన్ని ధర్మమార్గముతప్పక జాతివిత్యాసములేకుండా సకలజాతులన్ను, సకలమతముల వారిని, యేకభావనగల్గి పాలిం

చుచు, దీనిలో నెవరైనను స్వధర్మములనుగాని, తాను పూర్వీగా వచ్చినధర్మములనుగాని, నీతులనుగాని విడచి వ్యతిరేకముగా ప్రవర్తించినవారలను శిక్షించుచు "అహింస" యను వ్రతము ననుష్ఠించుచు రాజ్యమును పాలించెనుగదా! గనుక తమతమకు సాధ్యమగునంతవరకును, జీవహింసచేయక తొలగవలసినదిమాత్రము ముఖ్యకర్తవ్యము. అట్లు తొలగుటయే అహింసయని చెప్పబడును.

మూడవది పరదారాధనవిసర్జనము:—

పరదారాధనవిసర్జనము.

అనాదిగావున్న జీవుడు యావజ్జీవపర్యంతమార్జించిన పాపపుణ్యద్వయము సంచితమనబడును. ఆసంచితములో కొంతభాగమే పునర్జన్మమునకు హేతువై పాంచభౌతికశరీరమును గల్పించి సత్కర్మదుష్కర్మానురూపములయిన సుఖదుఃఖములనుభవింపజేయును. యిదియే స్థూలశరీరధారణకు కారణమై స్త్రీపురుషజన్మాదులకు ఆదిభూతమై యుండును.

సమస్తదేవతాప్రీతిగాను, భగవదాజ్ఞానుకూలముగాను చిన్నపెద్దలసాక్షిగాను సత్యమనెడు ప్రమాణముతోను మంగళసూత్రమనెడు వస్తువును పురుషుడు స్త్రీమెడయందు గట్టును. గట్టిననిమిషమునుంచియే ఆమె ఆయనకు భార్య అని

పిలువబడును. సంచితములో నెవరెవరు చేసుకున్న ప్రారబ్ధమునుబట్టి వారివారికి తగిలినటువంటి పురుషులకు స్త్రీలు, స్త్రీలకు పురుషులు లభించుదురు. మంగళసూత్రధారణ యనెడు మాట ప్రమాణముగాన దీనికి వ్యతిరేకముగా పురుషుడు స్వస్త్రీనిగాక యితరస్త్రీనిగోరుట పరదారాగమనమని పేరు. యిది గలుగుటకు కారణములు పెక్కులుగలవు.

మోహాంధకారమయిన మనశ్శక్తిచేతను ద్రిక్తమగు మన్మథపిశాచ మావేశమయినప్పుడు మానినులపైని చింతపారును. యీచింతచే కుందినవారలకు యౌవనోన్మదముచేత మతిభ్రమగలిగి మన్మథుడే పరబ్రహ్మముగాను స్త్రీలే పుపాస్యదేవతలగాను వారిపలుకులే వేదవచనములుగాను, శృంగార ప్రబంధములే పుపనిషత్తులుగాను, నటవిటగాయక విదూషకులే మహోపంచితులుగాను తమబుద్ధికి తోచిన దే [illegible]ముగాను స్త్రీభోగమే రాజయోగముగాను విషయానందమే బ్రహ్మానందముగాను దోచుట సహజము. అగ్నిగుండము దాపున నేతికుండ వున్నరీతిగా స్త్రీలవద్ద పురుషులున్న హాతుమున ధైర్యము కరిగిపోయి కామవికారము గలుగుట సహజమేగాని, వెలములపొత్తు లభించకపోయినయెడల ప్రాణములకు హానికూడా పశానొక వేళలందున సంభవించును. అగ్నిచే కాల్పబడుశరీరములకు ఔషధముచే శాంతిగలుగునుగాని మన్మథపిశాచ

ముచే కాల్చబడుశరీరములకున్న మానస్సులకును సుఖశాంతి లేదు.

మనోనిగ్రహము లేనివానికి పశ్చాత్తాపమొక్కటే ముఖ్యప్రయోజనము కాని మఱియొక ప్రయోజనము లేదు. మరియు నిటువంటి మన్మదపిశాచముచే పీడింపబడుచున్నవారు మానినులవల్ల గలుగు సుఖములలో మునిగి పైనుదహరించిన రీతిగా భావించెదరుగాని యింద్రియములయొక్క నైజగుణములను గుర్తెరిగి వానివల్ల గలుగుకష్టములను గ్రహించి, సిద్ధాంతించినయెడల యీదిగువనుదహరించిన విషయములే యదార్థములని భావించవచ్చును. యౌవనావస్థయందు కామలీలాప్రచారములకు ముఖ్యస్థానమని గౌరవింపబడిన రమణీయాంగములందు నేది రమణీయమైనదో తెలియకున్నది. బాల్యమునందు ఆడుకొను నచేతనములయిన ప్రాణిబొమ్మలు చందమున యౌవనమునందు సచేతనములయిన యీచర్మపుబొమ్మలును లీలావిహారయోగ్యములయి యుండును. ప్రాణిబొమ్మలను లోఁగచ్ఛేదనము చేసి చూచినచో వానియందు నేవగింపు గొనుటకు దగినవిషయములు లేమియు గనబడవు. యౌవనవంతులయిన యీచర్మపుబొమ్మలను చూచినమాత్రముననే సర్వాంగములయందున మిక్కిలి యసహ్యకరములయిన మలములు పెక్కులు నిండియుండుట కనబడుచుండును. కాబట్టి విచారజ్ఞానశూన్యతచేత నెంతయు రమణీయముగా దోచెడి

యీచర్మమాంసములయందు మిక్కిలి యనురాగముగలిగించి మహాపాపకారకములై ప్రాణిబొమ్మలయం దనురాగముగలిం చు బాల్యమే సర్వోత్కృష్టమైనదని నిశ్చయింపవలసినది.

అదిగాక మేదో, మాంస, చర్మ, రక్తాస్థి, మజ్జా, స్నాయు, రేతస్సులతో నెల్లయంగములు నిండియున్నవనియు చక్కగా నెరిగియు వాటియందు నసహ్యపడక చంద్రుడు మొదలగు దివ్యపదార్థోపమానముల చేత నవయవముల నత్యంతరమణీయములుగా నభివర్ణించుచు నేకారణముచేత స్త్రీలను భోగించుచున్నారో యూహింప సాధ్యముగాకున్నది. పరిమళవస్తు వస్త్రభూషణాదులచేత మానవులయొక్క తనువులనే యంగములు మాటిమాటికి శోభింగాంచునో ఆయంగములే తుదకు కాకుల గ్రద్దల పాలయి చీకాకుపొందును. మేరుపర్వతముయొక్క శిఖరమునందు బ్రవహించుచున్న గంగాప్రవాహమువలె ముత్యాలసరములే స్త్రీలయొక్క స్తనముల మీద నలరుచుండునో యట్టి స్తనములు కడపట కాకులు, నక్కలు మొదలగువానికి బండములగుచుండును. గాడిదలయొక్క దేహములవలె మానవులయొక్క దేహములును మాంసరక్తాస్థిమయములయి యుండగా నాదేహములు వికారములనియు నీదేహములు సుందరములనియు దలంచుటకు నజ్ఞానమే ముఖ్యకారణము.

మదము నుద్రేకింపజేయు విషయమున మద్యపానమును, మదవతియు సమానమే యయినను మద్యము త్రాగినమాత్రము మత్తుగలిగించుటవలనను త్రాగగాగలిగిన మత్తు సహితము కొంచెముసేపుండి మరల దిగిపోవుటవలనను చూచినమాత్రముననే మత్తుగలిగించి చిరకాలము పీడించునట్టి స్త్రీకి సమానముకాదని యెంచియుంచవలసినది పాపమనునగ్ని హోత్రమునకు ప్రచండజ్వాలలగుచు, నరక మనునగ్ని హోత్రమునకు నింధనములగుచు, దుఃఖమను నగ్నిహోత్రమునకు మిడుగురులగుచు, తళుకు బెళుకులను జూపికులుకుచు, మరులను గురులొడ్డి, యడ్డములేక లోకము మోహింపజేయు వనితలు నిస్సంశయముగా నగ్నిహోత్రములు కనుక వారిని జూచినను తలచినను. పురుషులయొక్క హృదయములు దహనమైపోవును. అదియుగాక నకులుడు ఇట్లు వక్కాణించెను :—మాతృవత్పరదారాంశ్చ పరద్రవ్యాణి లోష్టవత్, ఆత్మవత్సర్వభూతాని యః పశ్యతి స పశ్యతి". అనగా పరస్త్రీని తల్లివలెను, పరద్రవ్యమును మంటిపెల్లవలెను, సకలభూతములను తనవలెను యెవడుచూచునో అతడు బ్రహ్మజ్ఞానియగునని చెప్పెను. ఇచ్చట వచించినది బ్రహ్మజ్ఞానులకుగాని యిప్పుడు కలియుగబుద్ధిమంతులకుగాదని తాత్పర్యము కాదు :—

బ్రహ్మజ్ఞానమును సంపాదించుటకు మనుజుడు అతిజాగరూకుడై ప్రతివిషయమందును ప్రతినిమిషమందున అతిశ్రద్ధ

విహారాది పాటుపడినచో బ్రహ్మజ్ఞానసంపద చేకూరగలదు. ఇదియు గాక పరస్త్రీగమనమువల్ల అనేకములైన కూడ మానసవ్యాధిగలుగును. ఇందుకు నీతిశాస్త్రమందిట్లు చెప్పిరి. "దాసీ మానసహరంహా తి హంతి వేశ్యార్థనాదికం ఆయురాశీ విధవాహంతి సర్వహంతి పరాంగనా" అనగా దాసీసంగమము మానము పోగొట్టును. వేశ్యాసంగము ధనాన్ని పోగొట్టును విధవాసంగము ఆయువును క్షీణింపజేయును. పరాంగనా సంగమము అన్ని సుగుణంబులను బోగొట్టును. గాన తత్త్వము విచారించినయెడల అణుమాత్రమైన సుఖము గాని, మానప్రతిష్ఠగాని ఇహమందునగాని పరమందునగాని వున్నట్టు కాన్పించదు. ఇదియుగాకను పరదారాభిప్రాయులగు వారలు పొందిన కష్టములకు పరిమితి లేదు ఇచ్చట కొన్నిటిని మాత్రము వుదహరించెదను.

పరస్త్రీనిగోరినందున దశముఖుడు పుత్రపౌత్రమిత్ర సహితముగా సమరమందున మడసిపోయెను. పరస్త్రీమీద కన్ను వేసినందుకు చతుర్ముఖుడు తలబోగొట్టుకొన్నాడు. పరస్త్రీని మోహించినందున నహుషుడు పదభ్రష్టుడై త్రిందబడి కొండచిలువ వైపోయినాడు. పరాంగనా సంగమమువల్ల శీతకరుడు క్షయరోగపీడితుడైనాడు. పరస్త్రీని పట్టదలచినందున బోయవాడు భస్మమయినాడు. పరస్త్రీని చెరపబోయి కీచకుడు పరలోకగతుడైనాడు. దుర్యోధనాదులు తమకు గర్వానువశము

గ ప్రాప్తించినరాజ్యసుఖముచేత సంతోషించక దురాశపిశా చగ్రస్తులైనందున తమ రాజ్యము సబంధుమిత్రపుత్రపరివారము సహితముగా సమరమందున కూలిరి. నిక్కము ఆకోపింపక చో పరదారాగమనమువలన లేశమైనను సుఖము జీవునకు చేకూరునని నిశ్చయించుటకు వీలులేదు. కాబట్టి ప్రాణులుస దా అపరిమితమైన దుఃఖములకు ప్రాప్తులగుచు లెక్కలేని పె క్కు యోనులయందున బుట్టుచు విశ్రాంతి అన్నవచనము కలలో సహితము గానలేక పరితపించెదరు. దీనికి కారణము యింద్రి యములు వృత్తులయందు ప్రవేశించి విషయ సుఖములయం దాశక్తిగలిగి మనస్సును లోబరచుకొనుటయని వూహించవ చ్చును.

యిది యెటులజరుగు నన్న యింద్రియములు రజస్సత్వ తమోగుణముల కూడుకొని విషయసుఖములయందాస క్తిగలిగి వాటియొక్క పూర్ణశక్తిని విజృంభణముచేసి మనస్సు ను ప్రతిఘడియయందున వాటివశములో జేసుకొనుటకు ప్రయ త్నించుచుండును. అప్పుడు బుద్ధియనునది దానియొక్క సలహాను పెడచెవిని బెట్టినటువంటి మనస్సును జూచి యేమియు చే యజాలక ప్రత్యేకముగా వేరేనిలుచుండును. తుదకు బుద్ధియొ క్క సలహాను చెవిని బెట్టక యింద్రియములయొక్క భుజాబలము వల్ల మనస్సు వాటికిలోబడి అకార్యమైనటువంటి కర్మముల ను జేయుచు లెక్కలేని పెక్కుజన్మములు యెత్తుచుండును.

బుద్ధికి మనస్సులోబడిన యెడల కర్మానంచయము వృక్షము దిన దినము వృద్ధిపొందుటకు అవకాశము కలుగ నేరదు. మనస్సు బుద్ధికిలోబడియుండుటకు కొన్ని సాధనములు గలవు. అవి యేవనగా:— ఆహారము, స్నేహితులు, గ్రంధపరిచయము, పెద్దలసేవ, శ్రవణము, మననము, నిధిధ్యాసము.

యీపైన నుదహరించిన వాటిని క్రమక్రమముగా అభ్యాసమునకు తెచ్చిన యెడల బుద్ధికి మనస్సులోబడి, యింద్రియములు విషయసుఖముల నుండి దూర శక్తినివిడిచి, మనస్సుతో స్నేహమును చాలించుకొనును. పిమ్మట మనస్సునకు బుద్ధియొక్క సలహాను వినుటకు అవకాశము గలుగును. గనుక వాటిని క్లుప్తముగా వివరించెదను:—

ఆహార పదార్థములతో రజస్సత్వతమోగుణములను పుట్టించు శక్తిగలదు. వాటిలో సత్వగుణమును పుట్టించు ఆహార పదార్థములయందు దాశక్తి గలిగియుండవలెను.

స్నేహితులు రెండువిధములు:. బహిరంగ స్నేహితులు, అంతరంగస్నేహితులు. బహిరంగ స్నేహితులు సర్వదా ప్రపంచవ్యవహారములయందనురాగముగలిగి వారు చేయబోవు కర్మములయొక్క లాభనష్టములను ఫలా, విఫలములయొక్క విలువను అనుసరించి, వారలతో సఖ్యమొనర్చిన స్నేహితులను సహితము వారియిష్టములకు పాత్రులుగా జేసుకొందురు:—

యీవిధముగాను వారలు కర్మాపేక్షులై, లెక్కింపరాని కర్మములను చేయుచు, యింద్రియలోలురై, అమూల్యమైన కాలమును పోగొట్టుకొందురు. యిది యెటులననగా [illegible] వాడు [illegible] తీసుకొనవచ్చి అదృష్ట[illegible] మిక్కుటముగ [illegible] అధికమై [illegible] విడనాడిన [illegible] ఏదో వకగోడమీాదనో లేక బావిమీాదనో యెటుల పడునో అదేప్రకారముగా వీరియొక్క స్నేహము తుదకు పరిణమించును.

అంతరంగసంబంధమైన స్నేహము గల్గినయెడల బంగారమునకు పన్నె పెట్టినరీతిగా వారియొక్క స్నేహమువల్ల మరి [illegible] యెటుల [illegible] అంతరంగిచింతగల స్నేహితు[illegible] స్నేహితులయొక్క [illegible] సదా [illegible]మార్గ[illegible].

[illegible] లోలురైన [illegible] చేత [illegible] జేసు[illegible], [illegible] వేశి[illegible] తన స్నేహితు[illegible] [illegible] వానికి బుద్ధియొక్క [illegible] [illegible] వానిని [illegible] మార్గ

మునందు ప్రవేశింప నిచ్ఛగలవాడై ధేనువునిబాయని దూడ వలెను, పున్నమరాత్రులందున చంద్రునిబాయని చకోరమువలెను, వర్షఋతువు పొడచూపునవుడు మేఘములను బాయని చాతకపక్షివలెను, సదా వీరువురు కలసివర్తించి, అంతరంగ స్నేహమనెడు పుష్పముయొక్క సువాసనను నలువైపుల సుగంధించునటుల జేయుదురు. యెటులననగా దాహముచేత పరితపించుచుండు చకోరపక్షి చంద్రకిరణములు రావేగమే వాటియందుగల హిమమును గ్రోలి దాహమును దీర్చుకొనినను, చంద్రుడు చకోరముయొక్క దాహమును తీరెనుగదాయని తనకాంతిని తగ్గించుటగాని, లేక తాను అస్తమించుటగాని గలుగక, ఆచల్లనికిరణములను నలువైపుల ప్రకాశింపజేసి చల్లదనమును కాంతిని గలిగించునటుల జేయునుగదా? అటువలెనే వీరివురస్నేహమువల్ల యితరులుకూడా చాలామంది అంతరంగమనెడు పుష్పముయొక్క వాసనను గ్రహించి ఆనందమనుభవించుచుండురు.

గ్రంథపరిచయము:— పూర్వము భక్తుల ముక్తుల, సిద్ధుల, సాధ్యులయొక్క జీవితములవల్ల వారలయొక్క, వున్నతస్థితులు యేరీతిగా వారలకులభించినవో అవి యేయే, కర్మజ్ఞాన, వైరాగ్యభాగ్యములవల్ల చేకూరినవోఅవిఅన్నియుచక్కగ్గా గుర్తెరుగుటకు అవకాశముగలుగును. ఎటులననగా మనస్వరూపమును జూడవలెనంటే మనకంటితో జూడలేముగాని

అద్దమువున్న యెడల మనస్వరూప మిట్టిదని జూడగలము. అటు వలెనే గ్రంథమనెడు అద్దముతో ఆత్మయొక్క నిజస్వరూప స్థితి తెలుసును గాన గ్రంథావలోకన ముఖ్యకర్తవ్యము. తదు పరి సదా యిటువంటి గ్రంథావలోకనమువల్ల యీచంచలమై న మనస్సునకు నిజస్థితి కొంతపట్టుకు, అలవడి యింద్రియముల యొక్క గారడీవిద్య బాగా తెలసి, బుద్ధియొక్క సలహా మంచిది కదాయనితోచి, గ్రహించినదానిని అభ్యాసమునకు తేవలె నని ప్రయత్న పడును.

పెద్దలు అనగా జ్ఞానులు:—రాగద్వేషాదుల బారదోలి, యింద్రియవికారముల నణచి, మనస్సనెడు కుక్కను కట్టిపెట్టి, బుద్ధిఅనెడు మంత్రియొక్క సలహాను చెవినిబెట్టి, కాలత్రయ ములను గుర్తెరిగి, గమనాగమనములయందు యేకరీతిగా మన స్సును చలింపక నివాతదీపమువలె స్థిరపరచి ఆనందమనెడు జ్యోతిః ప్రకాశమును వీక్షించుచు, సదా బ్రహ్మానుసంధానులై వున్న వారలని భావము. అటువంటివారల సేవచేసినయెడల సంశయనివృత్తిగలిగి తత్వవిచారణ క్రమక్రమముగా పొడ చూపి, యింద్రియములను విషయములయందు చొరనీయక బుద్ధియనెడు ఖడ్గముచేత గట్టిపెట్టి సదా వారలసేవవల్ల లభిం చినదానిని శ్రద్ధతో గ్రహించి దినదినము జ్ఞానమనెడు దీపమ ను సంపాదించుకొనుటకు అవకాశము గలుగును.

శ్రవణమనగా :—సకల చరాచరరూపమైన ప్రపంచమంతయు నిరంతరము చూచుచు సర్వసాక్షిగానున్న పర్రబ్రహ్మమునకును, తనకును భేదములేదని తెలియజేసెడు మహా వాక్యములయొక్క రహస్యార్థమును సద్గురుముఖముగా వినుటయే శ్రవణమనబడును.

ఆ శ్రవణమువల్ల బుద్ధిని ఆవరించుకొనియున్న చీకటియనెడు అజ్ఞానము జ్ఞానమనెడు సూర్యప్రకాశముచేత నశించిపోవును. ఇది యిటుల నశించినతోడనే దేహమనిత్యమనియు తాను నిత్యమనియు, యింద్రియములు దుఃఖమయములైనవనియు తాను ఆనందమన్నియు, అంతఃకరణములు చలనశీలములనియు తాను నిశ్చలమనియు, దేహమునకు ప్రాణము ఆధారమనియు, తాను తుర్యమునకు ఆధారమనియు; జీవుడహంభావమనియు, తానహంభావమనియు, అజ్ఞానము కేవల శూన్యమనియు, తానఖండపరిపూర్ణమనియు, నిరంతరము మనస్సును సమాధానమునకు తెచ్చుట మననమనబడును. ఇది దృఢమైన తోడనే చవిటినేలను విత్తిన విత్తనములవలె సందేహములు తలయెత్తక నాశమగును. సందేహములు నాశమయినకూడదట దేహాదిప్రపంచమునకు దానన్యముగానుండుటవలన తనకు కాలత్రయములయందును యెల్లప్పుడు ధర్మాధర్మములు, బంధమోక్షములు, జరామరణములు మొదలగునవి యేవియు లేవనియు, జలకణములు పెక్కులొక్కటిగకూడి ప్రవాహమై

నట్టు సమస్తసాక్షులకూటమే సర్వసాక్షియైన పరబ్రహ్మమని
యు: సాక్షిమాత్రముగా వెలసెడు పరబ్రహ్మమే తానని యు
జననమే లేని మరణమెక్కడదనియు, రూపము లేని తనకు వికా
ర మెక్కడదనియు, సంకల్పమే లేని తనకు వికల్పమెక్కడ దని
యు, నెందును పూర్ణముగా నిండియున్న తనకు దిగ్దేశవ్యవస్థ
యెక్కడదనియు, కాలత్రయమునందు నొక్కరీతిగానున్న తనకు
కాలభేదమెక్కడదనియు, నిత్యమై సత్యమైయున్న తనకు జాల
విద్యవలె మిథ్యమయిన యీప్రపంచమెక్కడదనియు, ఆద్యం
త పరబ్రహ్మము తానని నిస్సంశయముగా తెలుసుకొనుట నిధి
ధ్యాసమనబడును. తత్వమిటులనుండగా కొందరు కలియుగి
బుద్ధిమంతులు కొన్ని శాస్త్రములను గ్రంథములను శోధించి,
మెట్టవేదాంతములను కొన్నిటిని బాహ్యవేషధారులగు బోధ
గురువులవల్ల సంగ్రహించుకొని, వాటిని మనస్సులందున పా
దుకొల్పుకొని పూర్వము పరాశరులవారు చెంబెస్తదానితో
సంగమించలేదా, విశ్వామిత్రుడు మేనకతో రతిసుఖమనుభ
వించలేదా, వారలకు జెందని పాపము మనకు యెటులజెందు
ననిన్నీ, పూర్వమునుంచి యీవ్యభిచారదోషములు అంతగా
నిషేధించబడలేదనిన్నీ మనస్సునకు సమాధానము చెప్పుకొ
నుచు, యింద్రియలోలురై వ్యభిచారమును తృణప్రాయముల
గా నైన నెంచరు. పరాశర, విశ్వామిత్రాదులు చేసిన తపము
లు, మనోబంధనములు మొదలుగాగల కార్యములు యోచిం

చి చూచిన యెడల, వాటిలో అణుమాత్రమైనను సలుపుటకు యీ కలియుగ బుద్ధిమంతులచేత కానేరదు. ఏలననగా, వారలు యున్న యుగములు, వారలయొక్క ప్రాణధారణస్థితి, ప్రాణముయొక్క పరిమితి, వారి కాలములోయున్న యౌషధులయొక్క శక్తి, వారలకు గలిగిన త్రికరణశుద్ధి మొదలుగాగలవి వీరలందున సహస్రాంశమైనను గానరావు.

యీ దురాచారమైన వ్యభిచారమునందు మాత్రమే వారలతో సరిపోల్చ నూహించెదరుగాని వారివలె త్రికరణశుద్ధి, తపఃప్రభావము, జ్ఞాన సంగ్రహము మొదలుగాగల మంచి క్రియలను అభ్యాసమునకు తెచ్చుకొనిన మీదటగదా, వారితో సమానులమనియు, వారలకు జెందని దోషములు మాకు సహితము జెందవనియు నిర్ధారణ చేయునగును. నిప్పు దాని వేడిమిని పోగొట్టుకొనజాలనటులను, చక్కెర దానిమాధుర్యమును పోగొట్టుకొనజాలనటులను వ్యభిచారము దాని దోషమును పోగొట్టుకొనజాలదు. స్వతస్సిద్ధమైన నైజగుణములు జడపదార్థములనుగాని అజడపదార్థములనుగాని విడువజాలవు. గనుకనే విశ్వామిత్రాదులు మాత్రము యీ వ్యభిచార దోషమువల్ల సంగ్రహించుకొన్న కర్మములను తప్పించుకొనజాలిరా? స్త్రీని పురుషుని నిమిత్తము గల్పించుట ప్రజోత్పత్తి నిమిత్తముగాని రతిసుఖము కొరకు గాదు. యిందుకు వ్యతిరేకముగా కామోద్రేకముచేత రతిసుఖముకొరకు గోరు

ను. యిటువంటి రతిసుఖము ప్రతి స్త్రీయందున యేకవిధము గానే అనుభవింపనగును. రూపు రేఖ విలాసములు మాత్రము భేదముగా గాన్పించును. యిటువంటి రూపురేఖ విలాసముల భేదము రతిసుఖమును యేవిధముచేతగాని మార్పు జెందింప నేరదు. యిది యిటులనుండగా పురుషుడు యింద్రియవ్యాపారములకు లోబడి, మనస్సును చంచల స్వభావమునకు దించి స్వ స్త్రీకంటెను పర స్త్రీ యొక్క రూపు రేఖ లావణ్యముల నపేక్షించి మోహాభ్రాంతుడై, యింద్రియలోలుడై వ్యభిచార దోషమునకు పాత్రుడగుచున్నాడు. గనుక పురుషుడు జ్ఞానశూన్యుడై యింద్రియ వికారముల చేత గలుగు యీ మోహము దోషమును మనకుసంపాదించిపెట్టును గదాయని యెరుగ జాలక, దీపమునుజూచి భ్రమ జెంది ప్రాణములను గోల్పోవు పతంగములవలె యింద్రియ సుఖములను జూచుకొని యీ వ్యభిచారదోషమును సంగ్రహించుకొనును. సర్వవిధముల యెంచి చూచినయెడల పురుషుడు స్త్రీకంటె బుద్ధిబలమునందు యెక్కువ స్థితిలోనుండియు నిజానిజములను, వస్తుతత్వములను వాటివలన గలుగు దోషాదోషములను అర్థానర్థములను చక్కగా గుర్తెరుగ నేరక యింద్రియలోలుడై యీ దురాగహమైన వ్యభిచారము స్త్రీవల్లనే గలుగునని భావించుకొనును. చేతకానివానికి శౌర్యము గలిగిన యెంతప్రయోజనమో స్త్రీ

వల్ల వ్యభిచారముగలుగునని నిర్ధారణచేయుట అంత ప్రయో జనకారియై యున్నది.

నాలుగవది భక్తి :—

భక్తి

ఆకాశమందంతటను తేజస్సు వ్యాపించినటులను, లవణము సముద్రపు నీటిలో గలసియున్నటులను వర్షధారలు మేఘమండలమందున ఘణీభవించియున్నటులను శుద్ధసత్వమైన పరబ్రహ్మమును సమస్తమైనటువంటి అజడ జడపదార్థముల యందును సర్వకాలములయందును అణిమముగాను, మహిమముగాను, గరిమముగాను, లఘిమముగాను, వ్యాపించియున్నదనియు యెటువంటి అణుమాత్రమైన కర్మచేసినను దానికి చెందునటుల చేయవలయుననియు, త్రికరణశుద్ధి ముఖ్యకర్తవ్యమనియు, దృఢముగా దెలసికొని సృజింపబడినట్టివంటి సమస్త పదార్థములనుసమముగా ప్రేమించుటయేభక్తి. ఇది నవ విధములుగా భాగింపబడి యున్నది. వాటిలో కొన్నిటిని సూచించెదను :—

తొల్లి విప్రవరుడగు కుచేలుడు తనకు చిరుతప్రాయము నాటి చెలికాడగు శ్రీకృష్ణపరమాత్మని సందర్శించి సంపదలనుబొందెను. ఇచ్చట కుచేలుడు శ్రీకృష్ణ పరమాత్మునియందు అనన్యభక్తి సల్పినందున బాహ్యమునకు చెలికాని

వలె నటించి సకల సంపదల నొసంగెను. పాండవేయులలో నొకడు గానగు పార్థుడు శ్రీకృష్ణ పరమాత్మునియం దనురాగ ముగలవాడై జ్ఞానమార్గమును గ్రహించి అన్యభక్తిని నల్పి ఽజపదార్థమును సంగ్రహించినందున శ్రీకృష్ణ పరమాత్ముడు బాహ్యమున బంధుత్వమును వెల్లడిపరచి, రణమునందున జయ ము గలిగించెను. దీని అంతరార్థముయొక్క వివరమును చక్కగా శ్రీభగవద్గీత చెప్పుచున్నది.

వైకుంఠ ద్వారపాలకులగు జయవిజయులు మునిశ్రేష్ఠులగు సనకసనందనాదులను పరిహాసము చేసినందుకై శాపమును పొంది కృతయుగమున హిరణ్యాక్ష హిరణ్యకశ్యపులుగాను, త్రేతాయుగమున రావణకుంభకర్ణాదులుగాను ద్వాపరయుగ మున శిశుపాల దంతవక్త్రులుగాను జనియించిరి. వీరలు పర మాత్మునికి అంతరంగభక్తులైనప్పటికి, కర్మ శేషించినందున కొంతకాలము పరమాత్ముని సాన్నిధ్యమును బాయవలసి యుండి మూడు యుగములయందును బాహ్యమున శత్రుత్వ మును గనబరచి సూర్యకిరణములు అస్తమించునపుడు సూర్యు నిలో గలసినటులను, నది ప్రవాహము యెంత కల్మషము గల దిగానున్నను తుదకు సాగరసంగమమైనటులను, కర్పూరము నకు అగ్ని స్పర్శ గలిగినంత దాని రూపమును పోగొట్టుకొను నటులను వీరలు యెంత శత్రుత్వమును బాహ్యమున గనపరచి నప్పటికిన్ని అంతరంగమున భక్తులైనందున అంత్యకాలము

నందు• వంలు ముగ్గురు యథాప్రకారముగా పరమాత్ముని సాన్నిధ్యమును జేరిరి.

మున్ను గోపికలు శ్రీకృష్ణపరమాత్ముని తమ మనోవల్లభునిగా ప్రేమించి, మిక్కిలిఅనురాగముంచి, భక్తినిదీపించి సర్వకాలసర్వావస్థలయందున ఆదివ్యమంగళాకరునియందు ధ్యానముంచి, అతనితో రతిసుఖములననుభవించి, తరించిరని వినియున్నాము. తత్వము విచారించినయెడల దశరథుని ఆత్మజడగు శ్రీరాములవారు దండకారణ్యములో సంచరించున సమయమందున, అచ్చటనివశించియున్న మునీశ్వరులు అతని దివ్యమంగళస్వరూపమును జూచి మోహించినందున, వారల గోర్కెలను సఫలతనొందించుటకై వారలను ద్వాపరయుగమందున స్త్రీరూపధారులుగా జేసి, కోర్కెలనుతీర్చుకొనునటుల వరమనుగ్రహించెను. ఇందుకు కారణము. దండకారణ్యవాసులైన మునీశ్వరులకు సంకల్పముగలిగెను. దానితో గోరికబుట్టెను. ఆకోరిక సఫలతనొందించుకొనుటకై పునర్జన్మమెత్తిరి గాన స్త్రీరూపములనుధరించిరి. మరియు సకలచరాచరములు తనరూపుగానుండిన సృష్టి, స్థితి లయములకు కారణభూతుడుగా నుండి, రూపు నామ క్రియారహితుడై సత్వరజస్తమోగుణముల కతీతుడై, అండమై, పిండమై, బ్రహ్మాండమై, అణిమమై, మహిమమై, లఘిమమై, గరిమమై, అంతర్బహిప్రకాశియై, సంకల్ప వికల్పరహితుడై, నిర్లిప్తుడై, ఆదిమధ్యాంత

హేతుఁడై, అప్రమేయుఁడై, అవాఙ్మానసగోచరుఁడై, అఖండ సచ్చిదానందస్వరూపుఁడై, అనవద్యుఁడై, కాలాతీతుఁడై, స్వసాక్షియై, సర్వసాక్షియై, సర్వవ్యాపియై యున్న భగవంతుఁడగు శ్రీకృష్ణభగవానుఁడు గోపవనితలయొక్క మనోరథములను పూర్తిగావించ నిశ్చయించినవాఁడై గోపవనితల పతులు సర్వకాల సర్వావస్థలయందును, యెట్టివిధమైన కర్మజేసినప్పటికిన్ని తనను తానే తోచునట్లుగాను, గోపవనితలయొక్క ధవులయందుఁ దన స్వరూపమును గనబడునట్లుగను జేసి, వారలు సంపూర్ణ భక్తిచేత తనయందు వారలను బద్ధానురాగులగునట్లు జేసినందున గోపవనితలు తమ ధవులలో నెట్టి విధమైన సంతోషముగాని సుఖమునుగాని పొందునపుడు శ్రీకృష్ణపరమాత్మునివల్లనే పొందుచున్నారముగదా యని భ్రమించుచుండిరి. గాని నిక్కమిట్టిదనుదును. తామరాకులమీఁద జలబిందువులవలె నంటుకొనకుండునట్లుయున్నవాఁడను, సౌలభ్యాది కళ్యాణగుణములు గలిగియున్నవాఁడను, పవిత్రమగు నాస్వాపాదముయందలి ధర్మములచేత వ్యాప్తిఁ గేవలసుఖియైయున్నవాఁడను నేను సంతతము తన్నారాధించు గోపికలను రమింపజేసి పరిపూర్ణబ్రహ్మానుభవమును ప్రసాదించినాఁడనుగాని నాకేనికి నింద్యయు ధర్మచ్యుతి తిలమాత్రమైనం స్పృశింపనేరదు గోడపైని చిత్రములను—కొంతకాలము జరిగినపిమ్మట వర్షము గురిసినంతలో చిత్రములు పోయి గోడమాత్రమే వుండునట్లులను, పారిజాతపుష్పములు

భూమిపై నిపడినంతలో భూమికి కొంచెము వాసన కొంతకాల
మువరకు గలిగి, అటుపైని భూమికి వాసనపోవునటులను,
యీగోపికరూపధారులైన మునీశ్వరులయొక్క సంకల్పములు
పూర్తియగుటతోడనే యథాప్రకారముగా మునీశ్వరులై బర
గిరి. మరియు అఖిలరూపధారియైయున్న శ్రీకృష్ణపరమాత్ము
డు గోపవనితలయొక్క మనోవల్లభులరూపములవలె గనబడు
ట యేకగొప్పయాశ్చర్యమా? సమస్తనదులుచేరి తుదకు సాగరము
ను జేరినటులను, చంద్రుని కిరణములు చంద్రునియందే లయిం
చునటులను, ఘంటయందుండుగలుగు నాదము ఘంటయందు నే
అణగియుండునటులను, సర్వభూతములకు సాక్షిగానున్న పరమా
త్మయందు జీవాత్మలు లయించును. అప్పుడు జీవాత్మపరమా
త్మలను భేదములుగానవచ్చును. అది యెట్లనిన ఘటము
నందున్న ఆకాశము ఘటముపగిలినంతలో మహదాకాశము
నందు గలయునటుల మాయచేత కృష్ణుని పరమాత్మునిగా నె
రుగక, తమ మనోవల్లభునిగా భ్రమించి, కొంతకాలము రా
హుకేతువులచేత పట్టుబడిన చంద్రునివలె మినాకరించి, మా
యయను సంకల్పము రహితమైన పిదనే నిజస్వరూపముల
ను దాల్చిరి. మరికొందరు భగవంతుని సగుణారాధనముచేత
భక్తిసల్పి, వారల యిష్టార్థములను పూర్తిగావించుకొందురు.
ఎటులనినగా దేవాలయములకు వెళ్లి స్వామివారికి కొబ్బరికా
యలుకొట్టి, హారతి వెలిగించి, అతి ప్రీతితో భగవంతుని దివ్య

మంగళరూపమును ధ్యానింతురు. ఇచ్చట తత్వము విచారించినయెడల దేవాలయమునకు అయిదుగడపలుగలవు. అవి దాటినపిమ్మట స్వామివారి దివ్యమంగళవిగ్రహము కనబడును. గాన పెద్దలు ఇట్లువక్కాణించిరి. "దేహో దేవాలయః ప్రోక్తో జీవో దేవస్సనాతనః। త్యజేదజ్ఞాననిర్మాల్యం। సోహం భావేన పూజయేత్" గనుక యీఅయిదుగడపలున్నూ దేహమందున అయిదుతత్వములు. యీఅయిదుతత్వములకు అతీతమైన పరతత్వమే పరమాత్ముడుగాన మనశరీరమునకును దేవాలయమునకును వ్యత్యాసము గనపడదు. అటువంటి దివ్యమంగళాకారుడగు స్వామిముందు కొబ్బరికాయనుగొట్టి కర్పూరమును వెలిగించుదురు. అనగా అజ్ఞానదశలో వున్న జీవాత్మయనెడు కొబ్బరికాయను, జ్ఞానమనెడు కర్పూరప్రకాశము కాగానే దానిని చెక్కలుగా చేసినందున దానిలో వున్న జీవాత్మ శుద్ధశూన్యముగా నున్న మహదాకాశమనెడు పరమాత్మలో లీనమగును. అప్పుడు జ్ఞానమనెడు కర్పూరము వెలిగి శుద్ధశూన్యమనెడు మహదాకాశముతో గలసి, తనరూపును మాపుకొనును. అనగా జ్ఞానోదయము కాగానే జీవాత్మ పరమాత్మ రెండును కలిసిపోవును. యీహేతువునుబట్టియే స్వామివారిముందు బాహ్యభక్తిచేత స్వారికేళములనుగొట్టి కర్పూరమును వెలిగించుదురు. మరికొందరు గోపురములను, సత్రములను, కట్టించుటయందు

ను, చెరువులు బావులు త్రవ్వించుటయందును భక్తిగలిగి సదా వారిజీవితకాలములను గడపుచుందురు. మరికొందరు తీర్థయాత్రలుచేసి, అక్కడక్కడనున్న పుణ్యపురుషులను సే వించుచు, వారలతో పరమార్థకసంబంధమైన గోష్యములను ప్రశంసించుచు సందేహములను నివర్తి చేసుకొనుచు కాలము గడపుచుందురు.

మరికొందరు భగవంతునిపాడుచు నృత్యముసలుపుచు గుణములనువర్ణించుచు దేహమందున స్పృహనహితమునుంచ క, ఆనందలహరిలో నోలలాడుచుందురు. మరికొందరు దేవతల యందు ప్రీతిగలవారలై కొన్నిజీవరాసులను బలిగానమర్పించి వారల యిష్టార్థములను పూర్తిగావించుకొందురు. అయితే, యిట్టిరీతిగా భక్తిసల్పువారలు జ్ఞానమునుసంపాదించనేరరు. గాని ఫలాపేక్షగలవారలై యుందురు. వారలు పూజించు దే వతకు నెంతశక్తియున్నదో అంతమాత్రమే వారలకు ఫలము జెంది పున్నతిజన్మముగల్గి అది పూర్తిఅయినవెంటనే యథా ప్రకారముగా తిరిగి జన్మమునకు వచ్చెదరు. లేక యింకా తక్కువజన్మమునకు కూడా రాగలరు. మరికొందరు గృహస్థధ ర్మములోనుండి, అతిథుల నభ్యాగతులను పరబ్రహ్మస్వరూ పులనుగా భావించి, జీవకారుణ్యమనెడు వచనమును పాటించి సదా భగవత్ప్రీతిగా వారలనుపూజించి, వారలకోర్కెలను సఫలతనొందించుటయందు భక్తిగలవారలై యున్నారు.

మ[illegible]కారంగ [illegible] వ[illegible]శి, [illegible]శి, మొ[illegible]లుగా[illegible]

ములను [illegible]చి భో[illegible]మును [illegible] [illegible] ము

సను[illegible], భ[illegible] [illegible] ధ్యా[illegible] [illegible]రు.

ఉచ్చట [illegible] [illegible] [illegible]మొం[illegible]

వ్యాపా[illegible] [illegible] [illegible] [illegible] ఒలము న [illegible], ఏకాద

శేంద్రియ[illegible] [illegible] చో బంధించి. సుషు[illegible]

అను [illegible] ప్రయో[illegible] [illegible] [illegible] గి, [illegible]స్సుట

బాద్ధి[illegible] యె[illegible] [illegible], [illegible] మా[illegible] సుషు

మ్నకు నవి[illegible]గా [illegible] [illegible]జేసి, [illegible] [illegible]

రించి ధ్యా[illegible] [illegible] అర్థ [illegible] [illegible]

[illegible]కకర్మమా[illegible] [illegible] [illegible] [illegible]

యేవిధ[illegible] [illegible] [illegible] భగవ [illegible]

నా[illegible] చుచో[illegible]:—

[illegible] [illegible] [illegible]

లను మా[illegible], [illegible]మొ[illegible] [illegible]

నాచరం[illegible] [illegible] [illegible] [illegible] భ [illegible]

టువా[illegible] అధి[illegible] యె[illegible] [illegible] [illegible]కుని[illegible]

[illegible] [illegible]జేసి, [illegible]లని [illegible] [illegible]

[illegible] ధ్యా[illegible]కార గా[illegible] [illegible] యె[illegible] [illegible] లభి[illegible]

జేయును. వల[illegible]నగా శుద్ధసత్త్వ[illegible] పర[illegible] [illegible] [illegible]స్వీకరి

త్వము గలదుగాని, యితర దేవతలకు లేదు. యిందుకు వుదాహ
గణ చెప్పెద :—

ఒకమనిషి నేరము చేసినయెడల, పోలీసువారు పట్టు
కొందురు. ఆ నేరస్థుడు పునర్విచారణ కోరినయెడల, తిరిగి
అంతకంటె గొప్పఅధికారియెదుట ఆ నేరస్థుని నిలిపి, విచారణ
చేయుదురు. అప్పటికైనా న్యాయము జరుగనియెడల క్రమ
ప్రకారముగా గొప్పఅధికారులతీర్పులను యావత్తు జరిగించి,
తుదకు చక్రవర్తివద్దకు ఆనేరస్థుని గొనిపోవుదురు. అప్పుడు
గదా ఆనేరస్థునికి దండనగాని, విడుదలగాని విధింపబడును.
అనగా చిన్నఅధికారులు గొప్పఅధికారుల వారలకు గలిగి
నంత శక్తి కొలది న్యాయమును తీర్చిరిగాని, అదిసరిగా లేనం
దున, రద్దుచేసి తుదకు చక్రవర్తి శిక్షను విధించును. అటువ
లెనే దేవతలకు శక్తికొద్దిగా వుండునుగాని గొప్పగా వుండక
పోవుటచేత తిరిగిజన్మమునకు రావలసియుండును. జిహ్వాచాప
ల్యముచేత పీడింపబడి గ్రామ్యములైన కామ్యములందపేక్ష
గలిగి అల్పదేవతలకు జీవరాసులను బలియిచ్చి త్రికరణశుద్ధి
యెంతమాత్రము లేక చేసిన భక్తిమాత్రము నిష్ప్రయోజనము
గాను. శుద్ధసత్వమైన పరమాత్ముడు సమస్తప్రాణులయందున
సమవర్తియై యున్నాడని దృఢభావన గలిగి త్రికరణశుద్ధిగా
భక్తి చేసినయెడల అదిసార్థకమగును.

మరియు రాజభక్తి, గురుభక్తి, మాతృభక్తి, పితృభక్తి, దైవభక్తి, దేశభక్తి, భ్రాతృభక్తి, పతిభక్తియనికూడాగలవు:—

రాజభక్తి:—అనగా తనరాజుయందున అన్నివిధములచేత భక్తిగలిగియుండుట అనగా నయమునగాని, భయమునగాని, భక్తినిగాని తనరాజును అన్నివేళలయందున భగవంతుని ప్రేమించురీతిగా ప్రేమించుటయే రాజభక్తి:—

గురుభక్తి:—అనగా గురువును సర్వవిధములచేతను సర్వకాలములయందును భగవంతునివలె ప్రేమించుటయే గురుభక్తి:—

మాతృభక్తి:—అనగా తల్లిని మొదటి దైవముగా నెంచి అన్నివిధములచేత ఆమెను సంతోషింపజేసి సర్వకాల సర్వావస్థలయందును ఆమెచేత దీవనలను బడసి ఆమెను ప్రేమించుటయే మాతృభక్తి:—

పితృభక్తి:—అనగా తండ్రిని రెండవ దైవముగా నెంచి ప్రతికార్యమందున అతనికి సంతోషమును కలిగించుచు అతనిచేత ఆశీర్వచనములను బడసి తండ్రిని ప్రేమించుటయే పితృభక్తి:—

దైవభక్తి:—అనగా దైవముచేత సృజింపబడినటువంటి జడ అజడ పదార్థములందంతటను పరబ్రహ్మమగు దైవము యేకరీతిగా నిండియున్నాడని తలచి, సమస్త భూతములను

పరబ్రహ్మ స్వరూపముగా నెంచి, ప్రేమించుటయే దైవ భక్తి :—

దేశభక్తి :—తన స్వదేశముయొక్క అభివృద్ధినిగలుగఁ జేసెడు పనులను సంగ్రహించుటయందు ఆసక్తి గలిగి, సదా తాఁజీవించుచున్న దానిక్రింద నే వినియోగపరచుచు తనదేశమును ప్రజలను వున్నతదశకు తెచ్చుటయందు వకానొకప్పుడు తన ప్రాణములకు హాని సంభవించినప్పటికైనను, వెనుక దీయక అత్యంతోత్సాహముతో కార్యములు జరుపుచు దేశమును ప్రజలను ప్రేమించుటయే దేశభక్తి :—

భ్రాతృభక్తి :—అనగా అన్నగారిని తండ్రితో సమానముగా నెంచి, తండ్రికి చేసిన మర్యాదలన్నిటిని సమముగా అన్నగారికిచేసి అన్నగారి మనస్సు యెల్లప్పుడు సంతోషింపజేయుచు, వారిచేత దీవనలుబొంది అన్నగారిని ప్రేమించుటయే భ్రాతృభక్తి :—

పతిభక్తి :—అనగా పతిని దైవమువలె భావించి సమస్తమైనటువంటి వుపచారములచేత పతిని సంతోషపెట్టుచు పతికంటె దైవము వేరులేడనియు పతిసేవకంటె దానములు, జపములు, హోమములు, గంగాయాత్రలు నోములు మొదలగు సమస్తమైనటువంటి కర్మములు తక్కువగానెంచి పతిసేవయందున ప్రీతిగలిగి యుండుటయే పతిభక్తి :—

సమస్తమైన నదులకు వుదకము ప్రధానమగునటులను పుష్పములకు వాసన ప్రధానమగునటులను, చీటికి వ్రాలు ప్రధానమగునటులను, బోటికి మానము ప్రధానమగు నటులను, మాటకు సత్యము ప్రధానమగునటులను, గృహమునకు పునాది ప్రధానమగునటులను కులముద్ధరించుటకు బుద్ధిమంతుడైన కొడుకు ప్రధానమగునటులను, పూర్ణచంద్రికను ఆనందించుటకు పూర్ణచంద్రుడు ప్రధానమగునటులను, వెలుతురును ఆనందించుటకు ప్రకాశము ప్రధానమగునటులను, ప్రకాశమును ఆనందించుటకు వేడిమి ప్రధానమగునటులను, వేడిమి గలుగుటకు అగ్ని ప్రధానమగునటులను, అగ్నిగలుగుటకు వాయువు ప్రధానమగునటులను, వాయువుగలుగుటకు ఆకాశము ప్రధానమగునటులను, యిటువంటి మహదాకాశ రూపముగానున్న శుద్ధసత్వ పరబ్రహ్మమును గుర్తెరుగుటకు నిష్కామమైన అనన్యభక్తియే ప్రధానము,

మరియు యింతను నేను వుదహరించినటువంటి వివిధమైన భక్తులలో యేవిధమైన భక్తిగాని చేయవలెనంటె, ముఖ్యముగా తాను చేయు కర్మములయొక్క ఫలములను గోరక, వాటిని భగవత్ప్రీతిగా సమర్పించి, తన స్వధర్మస్వమతాచారానుకూలముగ ప్రవర్తించిన యెడల తప్పక జ్ఞానమును సంగ్రహించగలడు.

తత్వజ్ఞానవిచారణము

అయిదవది:—తత్వజ్ఞానవిచారణము.

చక్కెరన్న మాత్రమున మాధుర్యము తెలియనటులను, అన్నమన్న మాత్రమున ఆకలితీరనటులను, సౌందర్యస్త్రీయన్న మాత్రమున సంభోగశక్తితీరనటులను. గంగయన్న మాత్రమున గల్మషములు క్షయింపనటులను, చంద్రుడన్న మాత్రమున చంద్రికవల్లగలుగు చల్లదనముగలుగనటులను, మంచినీళ్ళు అన్నమాత్రమున దాహముతీరనటులను, ఔషధమన్నమాత్ర మున రోగనివారణకానటులను, తత్వమన్నమాత్రమున నహం కారము నశింపనటులను, గురువన్నమాత్రమున గుణములుగ లుగనటులను, అటునలెనే జ్ఞానమన్నమాత్రమున ఆనందము గలుగనేరదు. కాబట్టి శుద్ధసత్వమైన జ్ఞానమును సంగ్రహించు టకు ముందు జేయునట్టివంటి కొన్ని సాధనములను, లక్షణము లను వివరించెదను.

బుధులు అంగమనెడు దేవాలయమున, దేహేంద్రియ ములను పరిచారికలనుగా జేసి, షట్కమలములను పుష్పములు గా జేసి మనస్సు, బుద్ధి, చిత్తమనెడు అంతఃకరణత్రయములను నైవేద్యముగా చేసి, జ్ఞానమనెడు జ్యోతిస్వరూపమును వెలిగిం చి, సహస్రారమనెడు రత్నసింహాసనముపై ఆసీనుడైయున్న

ఆత్మారాముఁడనెడు పరబ్రహ్మానందముగలసి ఆనందింతురు. దీనినే మానసపూజయని జెప్పుదురు.

మరియు చపలస్వభావముగల మనస్సును యింద్రియవిషయములయొక్క వలలో దగులనీయక నిర్బంధపెట్టుటకై రాజయోగమును అను సంధింపదలంచి నిర్జనప్రదేశమున శుభ్రమైనచోట కూర్చుండి, మితఆహార, నిద్రమొదలగు అభ్యాసములను జేయుచు, నిర్ణయప్రకారము పుచ్ఛ్వాసనిశ్వాసములను శోధించుచు, ప్రాణవాయువును, రేచక, పూరక, కుంభకములచేత క్రమముగా ప్రతిచక్రమునందున్న అధిదేవతను శాస్త్రప్రకారముగా శ్వాసనుకుంభించి, ధ్యానించి, అటుపై చక్రములు దాటినమీదట ఆధారచక్రమునుంచి వెన్నుపూస వెంబడి వ్యాపించియున్న సుషుమ్న అనెడు సర్వనాడిలో దీనిచేర్చి భ్రూమధ్యమందున దృష్టినిల్పి, అచ్చట పరజ్యోతిస్వరూపముగాను, బయలుగాను, అఖండప్రకాశముగాను వెలుగుచున్న పరమాత్మను దర్శింపుచు, దేహస్మృతిమరచి ఆనందింపుటయే సమాధియని పిలువబడును. మరియు సమాధిబలముచేత పాపములెల్లతొలగిపోయి సుఖస్థితియు ప్రభావశీలతయును గలిగియుండుటవలన నితరదేహములలో ప్రవేశించినను, ఇష్టప్రకారముగానుండును, మరల మనదేహమునకువచ్చును. ఈ ప్రకారముగా పరకాయప్రవేశముచేయుటకు లింగదేహమున శాక్కటికే శక్తిగలదుగాని యితరులకులేదు. శౌన వ్యాస,

[illegible] ధులు [illegible] యోగ[illegible] స్వరూప [illegible] విషయముల రూప [illegible] తత్త్వస్మృతిని సం[illegible] దూరదృష్టి, [illegible] [illegible] [illegible] గల [illegible] సిద్ధ[illegible]

[illegible] శుద్ధసత్త్వ[illegible] పరబ్రహ్మమునందు త్రిగుణాత్మకమైన [illegible] పంచభూత [illegible] ప్రపంచము కల్పిం[illegible] [illegible] విషయముల [illegible] ప్రవేశించి [illegible] బుద్ధి [illegible] ఫలముల [illegible] పుత్రుల [illegible] సంసార [illegible] స్త్రీకి [illegible] శుద్ధసత్త్వమైన పరబ్రహ్మ [illegible] [illegible]చుచుండును.

అనగా చలనశీలమయిన మాయ అశాశ్వితమనియు, దానివల్లగలుగు చిత్రవిచిత్రములైన వివిధరూపములు చలన శీలములనియు, శుద్ధసత్వమైన పరబ్రహ్మమే శాశ్వితమనియు చక్కగా గురుముఖమున గ్రహించి, యింద్రియవృత్తులను తలచూపకుండా జేసి, మనస్సును బుద్ధిని యేకీభవించి, అవిద్య యనెడు చీకటిని జ్ఞానమనెడు దీపముచేత తొలగించి, సర్వ మందున పరబ్రహ్మమేనిండియున్నదని భావించి, సర్వభూత ములయందును దయగలిగి, యెవ్విధమైన కర్మ జేసినప్పటికైనను కుమ్మరిపురుగు బురదనంటనటులను, నాలుకకు జిడ్డునంటనటు లను, కర్మములను తనకంటకుండా భగవత్ప్రీతిగా జేసుకొనుచూ నుండుటయే సన్మాజానంద సమాధియని పెద్దలు వక్కాణిం తురు. యీ సమాధిసలుపువారలు వకానొకప్పుడు దేహబుద్ధి నికూడా మరచియుందురు. యిటువంటి వారలనే బ్రహ్మవేత్త లనియు, జ్ఞానులనియు సదా పూజించెదరు.

కొందరు భగవంతుడే సంకల్పవికల్పములకు కారణ భూతుడని వాదుకొందురు. తత్వము చక్కగా ఆలోచించిన యెడల యిది మిథ్యారూపమయిన అవిద్యవల్ల గలిగినదని నెంచవలెను. దీనికి హేతువు.—

అజ్ఞానదశలోవున్న జీవుడు అవస్థాత్రయములలో నొకటి గానగు స్వప్నావస్థలోనున్నప్పుడు వివిధములైన చిత్రవిచిత్ర ములగు వస్తువులను, అపూర్వమైన వస్తువులను, వాటికనుగు

న్యాయాగుసటుల కర్మములను చేయుచున్నటులను, ఆకర్మము లను భవించుటలో ఖేదమోదములనొందుచు కొన్ని సమయములందున యేడ్చుచు, యిటువంటి మొదలుగాగల అవస్థలను పొందుచుండును. ఇది అంతయు స్వప్నావస్థ యెంతవరకువుండునో అంతవరకు జరుగుచునేయుండును.

స్వప్నమునకు కల్లయని యెందుకువాడుకొందురనగా మనుజునికి విధించిన ఆయువు 100 సంవత్సరములు. దానిలో సగము నిద్రావస్థలోనేపోవును. అటువంటి నిద్రావస్థలో యిటువంటి స్వప్నావస్థ యెంతప్రమాణమైయుండును.

అనగా మనుజుని జీవితములో చాలా స్వల్ప ప్రమాణముగలదిగా నుండునుగాన కలకల్లయని వాడుకొందురు.

యిటువంటి అజ్ఞానదశలోవున్న జీవుడు తిరిగి జాగ్రతవస్థలోనికి రావేగమే నేను స్వప్నమును గన్నానుయని చెప్పనారంభించును. అనగా తాను వేరుగాను నిద్రలోగన్న స్వప్నము వెరుగాను భావించి చెప్పును. యిచ్చట యీజీవునకు నిద్రావస్థయను మాయాశక్తి తనలోయిమిడియుండియు తాను వేరుగాను నిద్రలో స్వప్నము ననుభవించువాడు వేరుగాను భావించును. యిటువంటి కించజ్ఞుడగు జీవుడే యిట్టి నిద్రాశక్తిని గలిగి అపూర్వమైన చిత్ర విచిత్రములైన వస్తువులను సృష్టించుచు, వాటివల్ల గలుగు సుఖదుఃఖములను అనుభవించుచు తాను వేరుగాను నిద్రాశక్తి వేరుగాను భావించినంతలో

సర్వజ్ఞుడగు శుద్ధసత్వ పరబ్రహ్మము యొక్క మాయ అనెడు శక్తిని వర్ణింప నశక్యము. యీ పాంచభౌతికమైన త్రిగుణాత్మకమైన సర్వప్రపంచము మాయయొక్క కల్పనగాని శుద్ధసత్వమగు పరబ్రహ్మమునకు నీసుమంతయు నేవిధమైన సంబంధము లేదు. యిటువంటి మాయచేత కల్పింపబడిన సృష్టికి కల్పము వచ్చినప్పుడు సహితము యథాప్రకారము శుద్ధసత్వమగు పరబ్రహ్మమునందు యేకీభవించును.

ఇది యెటులననగా సూర్యునియొక్క కిరణములలో వివిధ వర్ణములను చూచుచుందుము. సూర్యుడు మరిగినంతలో ఆకిరణములు సహితము మరిగిపోవును. అట్లగా ఆకిరణములు సూర్యునిలో యేకీభవించును. అటుపైలేక వివిధ చిత్ర విచిత్రములను ప్రదర్శించు ప్రపంచమనెడు సంకల్పము గలిగినంతలో మాయయను కిరణములు సూర్యుడను శుద్ధసత్వ పరబ్రహ్మమునందు గలియును. ఇచ్చట శుద్ధసత్వ పరబ్రహ్మము స్వయం ప్రకాశమైనది. సూర్యుడు పరప్రకాశుడు. మాయచేత కల్పింపబడిన ప్రతికర్మమునకును కొనిక సుఖదుఃఖములుగా లభించిన ఫలితములకున్ను శుద్ధసత్వ స్వరూపుడగు పరబ్రహ్మమునకున్ను యేమాత్రమున సంబంధము లేదుగదా.

మరియు సూర్యునందు గల సర్వ జీవులను నిద్రాశక్తియందు లేపి వారి వారి లయొక్క ప్రకృతి సంబంధమైన కృత్యములను నెరవేర్చుకోమని ప్రేరేపించుచున్నాడా? తాను

అస్తాద్రికి పోవునపుడు యీజీవులను నిద్రపొండని బోధించు చున్నాడా? యీ రెండు విధములైన నియమము, బోధనలు డా జీవులకు స్వాభావిక గుణములుగానే కనబడుచున్నవి. గాని సూర్యునియొక్క ప్రేరేపణచేత జరుగుచున్నటుల లేశమైనను గనపడదు. అదేవిధముగ మాయాభ్రాంతులైన జీవులు యింద్రియములయొక్క వలలోజిక్కి పెక్కు కర్మములను జేయుచుందురు. గాని శుద్ధసత్వ స్వరూపుడగు పరబ్రహ్మము యెప్పటికిన్ని సంబంధమును గలుగజేసుకొనడు.

ఎండమావులనుజూచి మృగము తృష్ణతీర్చుకొనవలెనని యెంచి పరుగెత్తి తుదకు జలమునుగానక విసుగుకొని ఆయాసమును జెందునటులను, పతంగములు దీపముయొక్క ప్రకాశమును జూచి భ్రమించి దానిని సమీపించి ప్రాణములను గోల్పోవునటులను, యీజీవుడు చలనశీలములయిన యింద్రియములయొక్క సుఖములను జూచి మనస్సును స్వాధీనము చేసుకొనజాలక తనయొక్క నిజరూపమును గుర్తెరుగజాలక పెక్కు చిక్కులు పడుచు జననమరణావస్థలను పొందుచుండును.

మరియు విష్ణువని, బ్రహ్మయని, సదాశివుడని, మహేశ్వరుడని రుద్రుడని నామములు పరబ్రహ్మమునకే గలిగెను. యెట్లనిన ప్రపంచోత్పత్తికి కారణభూతమయిన మాయ పరబ్రహ్మమునకొక వక అణుమాత్రమని చెప్పుదురు. మాయ

యను ఛాయయందున ననంతమగు నాకాశమును ఆకాశము నందు వాయువును, వాయువునందు తేజస్సును, తేజస్సునందు జలమును, జలమునందు పృథివియు నణగియుండును. నిరాకారమగు పరబ్రహ్మమునందు దోచినమాయ పంచభూతములలోనుండి వానిని బరస్పర మేకీభవింప జేయును. ఆప్రకారముగా నేకీభవించినవెల్లను ఈశ్వర ప్రేరేపణచేత ననేక కోటి బ్రహ్మాండములై వివిధ చిత్ర రూపములతో గానవచ్చును. స్ఫటిక మత్యంత స్వచ్ఛముగానున్నను పంచవర్ణ సాన్నిధ్యము తటస్థించినప్పుడు బహువిధవర్ణములుగా దోచునట్లు పంచభూతములయందు ప్రతిఫలించిన పరబ్రహ్మము పంచభూత సంబంధగుణముల ననుసరించి సదాశివుడనియు, మహేశ్వరుడనియు, రుద్రుడనియు, విష్ణువనియు, బ్రహ్మమనియు వ్యవహరింపబడును. వీటిలో బ్రహ్మ శబ్ద, స్పర్శ, రూప రస గంధములను నయిదు గుణములుగల పృథివివలన స్థావరజంగమ రూపమయిన ప్రపంచమునంతను సృజించును. విష్ణు శబ్ద, స్పర్శ రూప రసములను నాలుగు గుణములుగల జలమువలన సకల ప్రపంచమును రక్షించును. రుద్రుడు శబ్ద, స్పర్శరూపములను మూడుగుణములుగల తేజమువలన సకల ప్రపంచమును సంహరించును. మహేశ్వరుడు శబ్ద, స్పర్శములను రెండు గుణములు గల వాయువు వలన మాయా సంబంధమైన జీవ కోటి కంతకు భ్రమ గల్పించును. సదాశివుడు శబ్దమను నొక్క

గుణముగల యాకాశమువలన జీవవర్గమునకు దెలివిని గలిగించును. మాయ పంచభూతవికారమైన దేహేంద్రియాది ప్రపంచమును తానని దురభిమానమును బుట్టించును. బ్రహ్మము దేహాది ప్రపంచమునకును అహంకారయుక్తుడగు చిదాభాసునకును విలక్షణమై సర్వసాక్షియై దృక్స్వరూపమయి యాత్మమాత్రముగా నుండును.

జీవులకు సంసారమను కికారణ్యము మిక్కిలి భయంకరమైనది. అది ఇండ్లు, వాకిళ్ళు, తోటలు, దొడ్లు, బంధుమిత్రులు, పుత్రకళత్రములను ముండ్లచెట్లతోను పొదరిండ్లతోను గూడుకొనియుండును. అందు కామక్రోధలోభమోహామదమత్సరములను దొంగలును, రోగములను వ్యాఘ్రములును, పాములను, ఘోరరాక్షసులును, ముదిమియను పిశాచమును, మృత్యువను సింహమును విచ్చలవిడిగా తిరుగుచుండును. దారిద్ర్యమను మహోన్నతపర్వతము కోటపెట్టినట్టుచుట్టును జుట్టుకొనియుండును. రోషసంతోషములను నీదరగాలి భయంకరముగా వీచుచుండును. దుఃఖమను కార్చిచ్చు మహావేగముగా దహించుచుండును. స్వర్గనరకములను తప్పాత్రోవలు ముక్తిపథమును తప్పించి, విడువక త్రిప్పలుపెట్టుచుండును. ఘోరారణ్యప్రదేశమున పురుషుడు నిరంతరము పుణ్యపాపములకు లోబడి, తిరిగి తిరిగి విశ్రాంతిజెందుటకు యొక్కడును యుక్తమైనస్థలముగానక వేసరిపోయి, ముందుచూచి యిక యెన్ని.

జన్మములెత్తవలయునో యనితత్తరపాటుజెంది శోకభయవ్యాకులితచిత్తుడై తాపత్రయమను మిడిమిడియెండచేత మలమల మాఁగి యత్యంత ప్రయాసముమీఁద యాగములను వృక్షచ్ఛాయల నాశ్రయించి, ధనధాన్యములు, గృహారామములు, చందనకుసుమములు, పశుభృత్యకళత్రక్షేత్రములు మొదలగు విషయములను సంపాదించుటకు ముఖ్యసాధనములైన కృషివాణిజ్య యాచనాసేవకా వృత్తులు మొదలగు లౌకికకర్మముల నెల్ల మానుకొని స్వర్గము మొదలు సత్యలోకమువరకుగల పరలోకముం దనుభవింపగలిగిన సుఖములకు ప్రధానసాధనములయిన నిత్యనైమిత్తికాది కర్మములను నిరంతరము ఫలాపేక్షలేక భగవత్ప్రీతిగా జేయుచు భగవదనుగ్రహమువలన బరిశుద్ధచిత్తత నొంది; భూమి, జలము, అగ్ని, వాయు, ఆకాశము, చంద్రసూర్యులు, కపోతము, అజగరము, సముద్రము, మిడత, తేనెటీగ, తుమ్మెద, ఏనుగు, జింక, చేప, వేశ్య, కురరపక్షి. శిశువు, కన్య, శరకర్త, పాము, సాలెపురుగు, కణుదురు వీని గుణములను చక్కగా గ్రహించి యాప్రకారముగా మెలగుచున్న పక్షమున ప్రత్యగాత్మ బ్రహ్మైక్యసాక్షాత్కార విచారమున కధికారియై వేగముగానే కడతేరగలడు.

భూమి సమస్తప్రాణుల కాశ్రయమయి వాని కార్యముల నెల్లను సహించుకొనియున్నలాగున ముముక్షువెప్పుడు క్షమతో గూడియుండవలసినది.

మూలచ్ఛేదనము జేసినను, కొమ్మలు నరికివేసినను, చెక్కలు చెక్కి వేసినను, వృక్షములు పరులకు వినియోగించు నట్లుగా పరులనిమిత్తమై తనకాపదవచ్చినను నిశ్చలచిత్తతతో వెనుక దీయకుండవలయును. జలము పారిశుద్ధ్యమాధుర్యాది గుణములచేత స్నానపానములకు పాత్రమయియున్నట్లు ముముక్షువెప్పుడు సత్ప్రవర్తనముచేత నెల్లప్పుడును శుచిర్భూతుడయియుండవలయును. అగ్నిహోత్రమెప్పుడు అంధకారముతో జేరక ప్రకాశించునట్లు ముముక్షువెప్పుడును నజ్ఞానముచే గప్పిబడక సుజ్ఞానశిష్టుడయి వుండవలయును.

సమిధలు మొదలగు వాని సంయోగముచేత నగ్ని వెలుగునట్లుగా ముముక్షువు శుద్ధతపస్సుచేత వెలుగవలసినది. వాదనాదమొదలగు విధులచేత అగ్ని తిరస్కరింపబడనట్లు ముముక్షువు పరులవలన సంక్షోభమును జెందగూడదు.

అగ్నిహోత్రము తనకు అప్రయత్నముగా లభించిన వస్తువులయెడల రుచిపక్వముల నెంచకుండా యెటుల తక్షణమే భక్షించునో అటువలె ముముక్షువు తనకు లభించిన పదార్థములయందు రుచిపక్వములను నెంచకుండా స్వీకరించవలెను.

ఆకాశము చరాచరరూపమయిన సమస్తపదార్థములయందును అంతటను నిండియున్నదయ్యును దేనియందును దగులక విలక్షణమైయున్నట్లు పరమాత్మ సకలవస్తువులయొక్క బహిరంతరములు నెక్కడను నిండికొనియున్నదయ్యును వాని

కన్నిటికిని విలక్షణమైయున్నదనియు, నాకాశము తనయందు దోచెడు మేఘము, మెరుపులు, మొదలగువానిని వేటిని తాకనట్టే పరమాత్మయు గాలవశమున దనయందుదోచు నుత్పత్తిస్థితి నాశములనుబొందక సచ్చిదానందముగా విలసిల్లునని తలంచవలెను. గాని తాను వేరుగాను తలంచి విగ్రహములయందును దేవస్థలములయందును పరమాత్ముడున్నాడనియు యితరస్థలములయందున వస్తువులయందున లేడని భావించుట యెటులవున్నదన్నగా బెస్తవాడు చంద్రకళరాత్రులయందు గొప్పవలను సముద్రములోవైచి యీవలకు లాగినప్పుడు చంద్రుడు ఆవలలోచిక్కినాడని తలంచి వలనుచూచినంతలో యదాప్రకారముగా వలను మాత్రమే జూచును గాని చంద్రుని జూడడు. అటువలెనే మాయాభ్రాంతులైన మానవులు శుద్ధసత్వమైన పరబ్రహ్మమును గుర్తెరుగనటుల జ్ఞానమును సంపాదించుటకు త్రోవనుగనలేక తప్పుత్రోవలగు ముండ్లతో నిండియున్న త్రోవలనుజూచి, భ్రమజెంది ఆత్రోవలే సురక్షితముగాను, చిక్కులులేకుండగాను తాము చేరవలసినటువంటి తావునకు తీసుకొనిపోవునని యత్నించి, ఆమార్గమువెంబడినే బోవసమ్మతించెదరు. కొంతదూరము గడచినతరువాత ముండ్లను కర్మములు గ్రుచ్చుకొనును. వాటివల్ల బాధలను జననమరణావస్థలును పొందుచుండును. యిటువంటి జననమరణావస్థలను అనుభవించుటకుగాను స్థూలశరీరమును ధరించుటకై

లెక్కలేని పెక్కుయోనులందున పుట్టుచుండును.

యిందులో ప్రథమముననే భక్తియోగము, కర్మయోగము, జ్ఞానయోగము లనుగురించి కొంతవరకు దేటపరచడమైనది, వాటిలో యేవక్కదానినైనను అభ్యసింపనపేక్షగలవారలు మొట్టమొదట ఆచరించవలసిన కార్యములను క్రమముగా జరిగించుకొనుటకు తగినటువంటి ఆవశ్యకమైన సాధనములను యథావిధిగాను క్లుప్తముగాను వివరించడమైనది.

బంగారమునకు వన్నె పెట్టినటులను, సౌందర్యవనితకు ఆభరణములు పెట్టినటులను, పట్టువస్త్రమును పట్టుదారములోనే కుట్టునటులను వజ్రమునకు సానబట్టునటులను, దీపమునకు మరియొకదీపముచేత ప్రకాశమును హెచ్చించినటులను పాలయందున పంచదారగలపినటులను అటువలెనే యీవిషయమును మరియొకపర్యాయము చదువరులకు చక్కగా జ్ఞాపకమునకు తేదలంచి కొన్ని సారాంశములను జేర్చి అతి రమ్యముగ శోభిల్లునటుల జేయడమైనది.

కర్మచేయడములో ఫలాపేక్షగలిగి చేసినయెడల దాని ఫలమును అనుభవించినపిమ్మట తిరిగి వుత్తమజన్మమునకు గాని లేక • అంతకంటె తక్కువజన్మమునకుగాని పోవడము తటస్థించును.

కర్మఫలాపేక్షలేకుండా చేసినయెడల జ్ఞానముదయించును. జ్ఞానముదయించినందువల్ల నిత్యానిత్యవస్తువివేచనము

కలుగును. అటువంటి వివేచనము కలిగినందువల్ల నిత్యమైనటు వంటి వస్తువును గుర్తెరుగుటకు తగినటువంటి సాధనములను అభ్యాసముచేసి తుదకు అటువంటి నిత్యమైనవస్తువును సంగ్రహించుటకు అవకాశముగలుగును.

మరియు కర్మచేయునప్పుడు యేజాతివారైననుగాని, యేమతమువారైననుగాని తమతమ స్వధర్మముల ననుసరించి కర్మములను ఫలాపేక్ష లేకుండా జేయుచున్న యెడల అటువంటికర్మములు జీవులనంటనేరవు మరియుజ్ఞానము నభివృద్ధి జేయును.

పూర్ణముగా నజ్ఞానములో మునిగియున్నవారికి దృశ్య ప్రపంచమంతయు నిత్యమనితోచుట సహజముగాన మనశ్శుద్ధి కొరకు సత్కర్మముల నాచరించవలయును. యింతకంటెయెక్కువ వివేకముగలవారికి జీవమే తామనియు దృశ్యప్రపంచ మంతయు గాలక్రమమున వేరురూపముగా మారుటవలన నిత్యమనియుద్దోచుట సహజముగనుక నట్టివారు చిత్తశుద్ధికొరకు భక్తిననుసరించవలెను. శుద్ధజ్ఞానసంపన్నులైయున్నవారికి స్థిరవిచారణవలన బ్రహ్మమే తామనియు దృశ్యప్రపంచమంతయు విద్యయనితోచుట సహజము, గాన అటువంటివారలు మౌననిష్ఠ నవలంభించి, ద్వైతభావము తొలగించి, తుర్యదృష్టిగలిగి నిర్మలత నొందియుండవలెను.

మరియు కొందరికి జ్ఞానమార్గము సులభముగాలభ్యము

గును కొందరికి భక్తిమార్గము సులభముగానుండును. కొందరికి కర్మమార్గము సులభముగానుండును. గాని కర్మములచే యుకున్న యెడల, భక్తికుదురనందు, భక్తికుదురని యెడల జ్ఞానముసిద్ధింపదు. జ్ఞానముసిద్ధింపకున్న ముక్తిగలుగ నేరదు ముక్తిజెందువారికి కర్మమార్గము బాల్యముచంటిది భక్తిమార్గము యౌవనమువంటిది జ్ఞానమార్గము వార్ధకదశ వంటిది. కనుక నే కర్మ పిందెవంటిది, భక్తి కాయవంటిది, జ్ఞానము పండువంటిదని పెద్దలు వక్కాణింతురు.

శ్రద్ధ అన్నిటికంటెను ముఖ్యమైనది యిది లేనియెడల జ్ఞానముగలుగనేరదు. కనుక శ్రద్ధయే ఋతువనియు, సుపదేశమే వీర్యమనియు, జ్ఞానమే గర్భమనియు, ఆనందమే శిశువనియు, పెద్దలు పలుకుదురు. ఋతువు కానటువంటి కన్యకు గర్భము కానట్టు శ్రద్ధలేనివానికి పరమార్థ చింత దొరకనేరదు.

భగవంతుని సత్కార్మాచరణమువలన సంతోషింపజేసిన పిమ్మట భక్తివలన అతని అనుగ్రహమునను, బడయవలయును. అటుపిమ్మట అంతరంగమందున అతిసూక్ష్మముగ ప్రకాశించుచున్న నతనిని జ్ఞాననేత్రమువలన గనుంగొని సంశయములనెల్ల నివర్తిచేసుకొని నిర్గుణోపాసనాపరాయణుడై అనంతసామ్రాజ్యము ననుభవింపవలయును.

దృశ్యమైనటువంటి దేహాది ప్రపంచములమీద నాశలు డుగక శుష్కవేదాంతములను కొన్నిటిని సంగ్రహించి జ్ఞాన

యోగమునందు తమకు పూర్ణపాండిత్యము గలదని దురభిమాన గ్రస్తులై, నటించి, కర్మ, భక్తిమార్గములను హీనత్రిగా తిరస్కరించి తామె బ్రహ్మమని వర్తించువారలు తుదకు పుట్టికి లేక స్వర్గమునకు లేక క్రిందపడునట్లు నుభయలోక భ్రష్టులయి యనంత కల్పాంతములు గడచినను భగవంతునియొక్క అనుగ్రహము జెందనేరరు.

అనురక్తిలేని భక్తియు, విరక్తిలేని యోగమును, శాంతవృత్తిలేని జ్ఞానమును నిష్ప్రయోజనములు.

భక్తిమార్గమున నున్నవారికి భగవంతుడు పిల్లలను తల్లి పోషించురీతిగా వారి పొంతిలనంతతము వసించి రక్షించుచుండును. యోగమార్గమున నున్నవారిని వరస్నేహితుడింకొక స్నేహితునియందు స్నేహభావముగలిగి క్షేమలాభములను విచారించునట్టుల స్నేహభావము కలిగియుండును. జ్ఞానమార్గమున నున్నవారిని తనతో సమానులరుగా నెంచి యాదరించుచుండును.

ఇటువంటి జ్ఞానులకు సంచితము వల్ల గలిగినటువంటి పుణ్యపాపములగతి యేమనిన నతని బొగడుచువారు పుణ్యములను, దూషించువారు పాపములను బంచుకొందురు గాన జ్ఞానికి కర్మసంచితము నంటనేరదు.

మఱియు సగుణము లవణము వంటిది నిర్గుణము జలము వంటిది. జలమే లవణమగునన్న విషయము మదరీతును దెలిసిన

దని దాః ఆప్రకారమే నిర్గుణ బ్రహ్మము సగుణ బ్రహ్మముగా భాసించుచున్నది. కర్మప్రతిపత్తిగలవారికి మనస్తృప్తి సగుణారాధనమువలన గలిగినట్లుగా నిర్గుణారాధనమువలన గలుగ నేరదు. ఇంద్రియనిగ్రహము గలవారికితప్ప నితరుల కెంతమాత్రమును నిర్గుణధ్యానము పట్టుపడ నేరదు. మనస్సు కుదరకమునుపే నిర్గుణధ్యానముచేయ మొదలుపెట్టిన నది బకధ్యానమగును. కాబట్టి క్రమప్రకారము కాకర్మ, భక్తి జ్ఞానమార్గముల ననుసరించిన యెడలమనుజుడు గడతేరగలడు.

చిన్న మొలక పుట్టగానే వంకరగావున్న యెడల దానిని తిన్నగాజేయుటకు తగినటువంటి కంచెనుగట్టి తిన్నగాజేసి యెరువు మొదలగు వస్తువులను వేసి మొలకకు బలమునుపుట్టించిన యెడల అది పెద్దచెట్టుగా వృద్ధిబొంది అటుపైని సుందరముగా పుష్పించి, కాయలుగాచి పండ్లుపండి చక్కగా శోభిల్లునుకదా? అటువలెనే మనుజుడు బాల్యదశనుంచి మనస్సునువంచి మంచి మార్గమున ప్రవేశపెట్టుటకై తగినటువంటి అభ్యాసములను జేయుచు నిజపదార్థమును గుర్తెరుగుటకు తగినటువంటి సాధనములను సంగ్రహించినయెడల వార్ధికదశ నాటికి పండుయనెడు జ్ఞానము వుదయించును. మధ్యరంగమందున ప్రయత్నించిన యెడల యిల్లుమండుచున్నప్పుడు బావిని త్రవ్వప్రయత్నించుట యెంత ప్రయోజనకారియగునో అదికూడా అంతప్రయోజన కారియేనగును. కర్మ, అనుభవించుటకొరకు జీవి స్థూలశ

రీర ధారియగుచున్నది. అటువంటి జీవాత్మయే జ్ఞానదశ నొందిన వెనుక పరమాత్మయై పరిణమించును.

గాన అటువంటి పరమాత్మకు బాలయువ్వన, వార్థకదశలు లేనందున అటువంటి జ్ఞానిని సంగ్రహించుటకు జీవి, దేహ ధారణచేరా వేగమే ప్రయత్నించవలెను. అశ్రద్ధగలిగి గాని అవస్థాత్రయములను, దేశకాలమాన స్థితులను ప్రతీక్షించి నడచిన యెడల జీవిబంధ విముక్తిని జెందనేరదు.

శ్రీ

నారాయణ సుభాషితము

ఇష్టదైవము నందుగల శ్రద్ధపాప విముక్తికిసాధకమని పెద్దలువచించుతురు. గనుక యిష్టదైవమగు శ్రీరామ పరమాత్మ జీవులను భవసాగరమునుంచి తరింపజేయు వాడగుటచేత తారకనాముడని పేరుగలదు. అటువంటి తారకనాముని చరిత్రము యొక్క అంతరార్థమును తెలసినమీదట శ్రీరామచంద్రులు పరమాత్మయని గ్రహించనగును.

ఆనందమయమగు సపవర్గమను స్వర్గోధ్యాపట్టణము నందు పరబ్రహ్మమను దశరధుడుకలడు. అతనికి యిచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తులను ముగ్గురు భార్యలుకలరు. వారిలో జ్ఞానశక్తియను కౌసల్యాదేవి గర్భమునందాత్మయను శ్రీరామమూర్తి యవతరించి అవ్యక్తమను బాల్యావస్థచే స్వస్వరూప జ్ఞానమునుమరచి, అజ్ఞానమయమగు జీవాత్మయే తానని భ్రమించి, దేహేంద్రియాది ప్రపంచమునందంతయు నభిమానముంచి శ్రవణమను వసిష్ఠోపదేశము చేత మరల తెలిపి తెచ్చుకొని వైరాగ్యమను లక్షణమూర్తిని వెంటదీసుకొని మననమను విశ్వామిత్రునితో బయలుదేరి పంచమహాపాతకములను పర్వతము లను గడచి జ్ఞానమను తీక్ష్ణబాణము చేత నావరణమను తాట

కనువధించి యిచ్ఛయను మారీచుని సముద్రములో ముంచి, వికారములను సుబాహుప్రముఖులగు కటికరక్కసుల బెక్కరముక్కడించి, దురాచారమను శిలను గాలిఁ దన్ని, సదాచారమను నహల్యను మన్నించి ద్వేషాంశమను మిథిలాపురము ప్రవేశించి, శాంతమను జనకుని సందర్శించి, అసూయయను శివధనుస్సును విఱిచివేసి, ఆనందమను సీతను వివాహము చేసికొని, ప్రతిఘటింపవచ్చిన మదమను పరశురాముని భంగపరిచి, మోక్షమను సాకేతనగరమునకువచ్చి, తానుజీవుడు కాడని నిశ్చయించి జీవత్వత్యాగమను పట్టాభిషేకమును వహింపబూని క్రియాశక్తియను కైకవలన చపలత్వమను విఘ్నము తటస్థింపగా, బ్రహ్మమను దశరథుని బాసి, మోక్షమను సమాధ్యను వదలి ఆనందమను సీతయు, వైరాగ్యమను లక్ష్మణుడును తోడనున్నట్ల బయలుదేరి, చిత్తమను సరయువును దాటి, బుద్ధియను గుహునిచే నాదరణబడసి, విక్షేపమను మహారణ్యముచొచ్చి, తపస్సను చిత్రకూటమున నిలచి అహంకారమను విరాధుని బొలియించి, మనస్సను కాకాసురుని నలియించి, సంకల్పమను కన్నుగ్రుచ్చి, నిర్వికల్పమునకన్నిచ్చి, వీర్యమను నగస్త్యుని నాశ్రయించి, ధైర్యమను చక్రమును పరిగ్రహించి, కామమను శూర్పణఖను విరూపినిగా జేసి, ఆగామికర్మములను ఖరదూషణత్రిశిరులను సంహారణజేసి, ఇచ్ఛయను మారీచును వంచింపగా, రాజసమను రావణుడు డంబమను సన్యాసి

వేషశ్చత్రో నానందమను సీత నపహరించుకొనిపోగా, నాత్ముడను రాముడు విజృంభించి, యిచ్ఛయను మారీచుని గీటడంచి, యానందమను సీతనుగానక, యమోఘమైన విచారమునుబొంది, వైరాగ్యమను లక్ష్మణుడు వెంటనరుగ విక్షేపమను కిష్కారణ్యములో విచ్చలవిడిదిరుగుచు వివేకమను జటాయువును విమలత్వమను సద్గతినొందించి, చింతయను కబంధుని వధించి, సంతోషమను శబరినిగాంచి, మనోవికాసమను పూజనంగీకరించి, నిధిధ్యాసమను హనుమంతునితో సఖ్యము నరించి, సప్తవిధజన్మములను సప్తతాళములను భేదించి, భయమునువాలినిగూల్చి, నిశ్చయమను సుగ్రీవుని దేల్చి, నిధిధ్యాసమనుహనుమానుని బురికొల్పగా, నతడుమోహమను మహాసముద్రమును లంఘించి, లోభమను లంకిణినిద్రుంచి, దుర్వాసనలను రాక్షసులనెల్ల మట్టుపెట్టి యానందమను సీతనుగని పెట్టి, సంకల్పమను అశోకవనమును బాడుజేసి, అజ్ఞానమను జంబుమాలినురుమాజేసి సంశయమను శత్రునిశిక్షించి, విపరీతమను నింద్రజిత్తుని దిరస్కరించి, భ్రమయనుపాశముఁద్రెంచి, రాజసమను రావణుని ధిక్కరించి, మానమను మహాగ్నినిప్రజ్వలింపజేసి, దుఃఖమనులంకను దగ్ధముచేసి, మోహమనుమహాసముద్రమును దాటి, మరలివచ్చి యానందమను సీతయొక్క సంగతి తెలియజేయగా, నాత్ముడను రాముడు ప్రయత్నము చేసి మోహమను సముద్రమును భంగిపెట్టి, నిశ్చలత్వమను

సేతువునుగట్టి, సత్త్వమను విభీషణుని జేపట్టి విపరీతమును నింద్రజిత్తు నెదిరించి, సందేహమను నాగపాశములో జిక్కి-సద్విచారమను గరుత్మంతుని విడుగరజెంది, తామసమను కుంభకర్ణుని సంహరించి, భ్రమయను శస్త్రముచే వైరాగ్యమను లక్ష్మణుడు మూర్ఛిల్లగా, నిదిధ్యాసమను హనుమంతుని ప్రోత్సాహపరిచి, నిష్ఠయను సంజీవిపర్వతమును దెప్పించి, వైరాగ్యమను లక్ష్మణుని మూర్ఛదేర్చి, విపరీతమను యింద్రజిత్తుని పోకార్చి సంచితమను మూలబలము నంతయు సాధనమను మోహనాస్త్రముచే నిర్మూలముచేసి, దుర్వాసనలను నసురుల నెల్ల నాశనము జేసి, సద్వాసనలను కపిసైన్యమును సందరించి, గాంభీర్యమను చాపము నెక్కుబెట్టి, రాజసమను రావణుని నెదిరించి, జ్ఞానమను దివ్యబాణమును బ్రయోగించి, అహంకారమను అమృత కలశమును భేదించి యింద్రియములను పదితలలను ఛేదించి, మనాగ్నినుండి పారిశుద్ధమును వహించి వెలువడిన యానందమను సీత నంగీకరించి, బ్రహ్మమను దశరథుని వీక్షించి, మోక్షమను నయోధ్యాపురము జేరి, జీవత్వనివృత్తియను పట్టాభిషేకమును పొంది, బ్రహ్మమను దశరథుడే తానై కేవల బ్రహ్మసాక్షాత్కారమను రాజ్యాధిపత్యమును వహించెను. యిదియే రామాయణముయొక్క పరమగోప్యమైన అంతరార్థము దీనియందాసక్తి బుద్ధిగలిగి అభ్యసించిన యెడల యింద్రియములయొక్క గారడి

విద్య చక్కగా తెలిసి, జ్ఞానోదయమై జననమరణములకు హేతుభూతమైన సంసారాంబుధిని దాటుటకు శక్తిగలుగును.

ప్రతినిత్యము దీనిని శ్రద్ధతో పఠించినగాని, విన్నను గాని, ప్రాణులు పామరత్వమునుండి తొలగి భవార్ణవమునుండి తర్లి బ్రహ్మానంద సామ్రాజ్య సంపదను సంపాదించు కొందురు.

ఓం. శ్శాంతిః శ్శాంతిః శ్శాంతిః

సర్వేజనానాం । సుఖినో భవంతు।
సమస్త శ్రీ । సన్మంగళానిభవంతు॥

శ్రీసీతాలక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్ర

పరబ్రహ్మణేనమః ॥

సంపూర్ణము.

ERRATA.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	15	వీని నే	దీని నే
3	1	తేదు	లేదు
5	3	దాంబోవు	రాంబోవు
16	13	అటిచలెనే	అటువలెనే
16	17	తత్వానులు	తత్వముల
17	21	సుఖ—ఖస్సు	సుఖదుఃఖ వులు
18	12	కఠినముగా	కఠినముగాన
19	20	జీభిక	జీవికి
39	6	బ్రహ్మముకు	బ్రహ్మము
40	3	అన్య	అనన్య
52	4	దారణ	ధారణ
52	12	సర్వ	సర్ప
56	10	అనిగా	అనగా